తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




శనివారం డిసెంబర్ 20 2025 | సంపుటి :03 | సంచిక :170 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ఆ వీడియో మాయలో పడొద్దు: రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

- సుధామూర్తి హెచ్చరిక: సోషల్ మీడియాలో తన పేరుతో వస్తున్న పెట్టుబడి వీడియోలు 'డీప్‌ఫేక్' (నకిలీ) అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి స్పష్టం చేశారు.
- పెట్టుబడుల స్కామ్: అధిక రాబడుల కోసం కొన్ని సంస్థల్లో పెట్టుబడి పెట్టాలని, తద్వారా నెలకు రూ.10 లక్షల వరకు సంపాదించవచ్చని ఆ వీడియోలో ఆమె చెబుతున్నట్లుగా సృష్టించారు.


2లో

## 'ఎక్స్'లో మోదీ హవా..
### టాప్ టెన్ పోస్టుల్లో 8 ప్రధానివే



- సోషల్ మీడియాలో ప్రధాని మోదీ హవా: గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్‌లు పొందిన మొదటి 10 ట్వీట్లలో 8 ప్రధాని మోదీవేనని 'ఎక్స్' సంస్థ వెల్లడించింది.
- నెంబర్ వన్ ట్వీట్: రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని భగవద్గీత (రష్యా ఎడిషన్) బహుమతిగా ఇచ్చిన పోస్టు 6.7 మిలియన్ల వ్యూస్, 2 లక్షలకు పైగా లైకులతో మొదటి స్థానంలో నిలిచింది.

2లో

## శబరిమల బంగారం చోరీ కేసు..
### ఈడీకి అప్పగింత

తిరువనంతపురం: శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. ఈ సందరరేగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. పేజి 2లో





## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పేజి 2లో

## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది.**

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్లు, డైరెక్టర్ల పాలక వర్గాలను రద్దు చేసింది. అలాగే తొమ్మిది జిల్లాల డీసీసీబీలను సైతం తొలగించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ డీసీసీబీల పాలకమండళ్ల కాలపరిమితి ముగియడంతో రద్దు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు పీఏసీఎస్‌లకు పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలని వ్యవసాయశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఇన్‌ఛార్జిలు కొనసాగుతారని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల పదవీకాలం ముగిసిందని ప్రభుత్వం వివరించింది.

వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సహకార సొసైటీల నిర్వహణకు ఎన్నికల ద్వారా పాలకవర్గాలను నియమిస్తుంది. సొసైటీల సామర్థ్యాలకు అనుగుణంగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు. ఎన్నికైన పాలకవర్గాలు ప్రభుత్వం ద్వారా వ్యవసాయ, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అమలయ్యే పథకాలను అందిస్తాయి.

ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికల ద్వారా ఈ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తుంది. 2020, ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. ఈ ఎన్నికల ద్వారా పదవులు పొందిన వారి పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. వారి పదవి కాలాన్ని ఆరు నెలల పొడిగించింది. తాజాగా పాలకవర్గాలను రద్దు చేసింది.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్
### అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు


2లో

## జగన్ బంధువు అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు


2లో

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా?: మంత్రి లోకేశ్



అమరావతి: ఐటీ పెట్టుబడులు, యువత ఉద్యోగాలపై వైకాపా కుట్ర చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వా వంటి సంస్థలపై కోర్టులో వైకాపా పిల్ వేసిందన్నారు. తాజాగా రహేజా ఐటీ పార్కు పైనా పిల్ దాఖలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో

## హరీశ్‌రావు పెద్ద మనసు..
### పేద విద్యార్థిని కోసం ఇంటిని తాకట్టుపెట్టి..!

- మాజీ మంత్రి హరీశ్‌రావు ఉదారత: పీజీ వైద్యవిద్య చదువుతున్న ఒక పేద విద్యార్థిని కోసం హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు.
- విద్యార్థిని మమత చదువు కోసం బ్యాంక్ రుణం కావాల్సి రాగా, సిద్దిపేటలోని తన సొంత ఇంటిని ఆయన తనఖా పెట్టారు.
- మమత చదువుకు ఏడాదికి రూ.7.50 లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంది. ఆస్తి పూచీకత్తు ఉంటేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేయడంతో ఈ నిరయం తీసుకున్నారు.



సిద్దిపేట: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు. పీజీ వైద్యవిద్య చదువుతున్న ఓ పేద విద్యార్థినికి రుణం కోసం తన ఇంటిని తనఖా పెట్టారు. విద్యార్థిని మమత చదువు కోసం ఏటా రూ.7.50 లక్షలు చెల్లించాలని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఏదైనా ఆస్తి తనఖా పెడితేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు ద ృష్టికి మమత, ఆమె తండ్రి రామచంద్రం తీసుకెళ్లారు. దీంతో ఆయన సిద్దిపేటలోని తన ఇంటిని తనఖా పెట్టి రూ.20 లక్షల విద్యారుణం ఇప్పించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజు కోసం రూ.లక్ష నగదు అందజేశారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

- 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ
- సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా


2లో

# సంపాదకీయం

## హే రామ్ పని హక్కు పాలకుల దయా

ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం. మరీ ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడురోజులు దాపురించాయి. 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (క్లుప్తంగా ఉపాధి హామీ) స్థానంలో మోదీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' (క్లుప్తంగా జీ రామ్ జీ) బిల్లును ప్రవేశపెట్టింది. ఈ కొత్త బిల్లు, చట్టబద్ధమైన పనిహక్కును కేంద్ర ప్రభుత్వ సంకల్పంపై ఆధారపడ్డ ఒక విచక్షణాయుతమైన సహాయంగా తగ్గించివేసింది. హక్కు ఆధారిత పథకంను కూల్చివేసి దాని స్థానంలో నియంత్రిత ఉపాధి పథకాన్ని ప్రతిపాదించింది. రాజ్యాంగ విలువలు అయిన హుందా, జీవనోపాధి భద్రత, వికేంద్రీకరణను నిర్ణయాత్మకంగా కుదించివేసింది.

మహాత్మాగాంధీ మరొకసారి ఒక గాడ్సే చేతుల్లో ప్రతీకాత్మకంగా హతమయ్యారు. చట్టబద్ధమైన ప్రజల హక్కును రూపుమాపి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించే, నిర్వహించే పథకాన్ని ప్రవేశపెట్టడం యాదృచ్ఛిక పరిణామం కానేకాదు. 'ఉపాధి హామీ' పట్ల చాలా కాలంగా చూపుతున్న వ్యతిరేకతకు పరాకాష్ఠే జీ రామ్ జీ బిల్లు. ఈ వ్యతిరేకత 2014లోనే వ్యక్తమయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే పార్లమెంటులో 'ఒక మహావైఫల్యం'గా 'ఉపాధి హామీ'ని కొట్టివేశారు. తదాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ, లబ్ధిదారులకు వేతనాల చెల్లింపును జాప్యం చేస్తూ, టెక్నోక్రాటిక్ నియంత్రణలు విధిస్తూ ఇత్యాది చర్యలతో ఆ సంక్షేమ పథకాన్ని క్రమంగా నిరర్థకం చేస్తూ వస్తోంది. డిమాండ్ ఆధారిత 'ఉపాధి హామీ' పథకాన్ని బలహీనపరిచేందుకు ఒక దశాబ్దం క్రితం ప్రారంభమైన ప్రయత్నాలు 'జీ%-రామ్-జీ' బిల్లుతో పరిపూర్తి అయ్యాయి, సందేహం లేదు.

'ఉపాధి హామీ' పరివర్తనాత్మక శక్తికి, గ్రామీణ జీవనంలో అది సాధించిన మౌలిక మార్పులకు నేను ప్రత్యక్ష సాక్షిని. 2 ఫిబ్రవరి 2006న అనంతపూర్ జిల్లాలో 'ఉపాధి హామీ'ని నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తొట్టతొలుత ప్రారంభించినప్పుడు నేను అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్నాను. ఉపాధిని డిమాండ్ చేసే హక్కు, సకాలంలో వేతనాల చెల్లింపును డిమాండ్ చేసే హక్కు, వేతన చెల్లింపుల్లో జాప్యం జరిగిన పక్షంలో నష్టపరిహారం కోరే హక్కు, పనుల కేటాయింపు వాటి నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే హక్కు మొదలైనవి 'ఉపాధి హామీ' చట్టంలో ప్రధానాంశాలు. ఈ హక్కులను సంపూర్ణంగా గౌరవించే వ్యవస్థాగత నిర్మాణాలకు రూపకల్పన చేయడం నా ఉద్యోగ విధులకు ఒక సవాల్ అవడమే కాకుండా ఒక పరిపూర్ణ సంతృప్తిని కల్పించిన విధ్యుక్తధర్మ నిర్వహణ అది.

ప్రారంభించిన తొలిరోజుల్లోనే ఉపాధి హామీ పథకం ప్రభావశీలత స్పష్టంగా గోచరమయింది. నాటి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలోను సామాజిక తనిఖీల వ్యవస్థీకరణ గ్రామీణ శ్రామికుల సాధికారతకు విశేషంగా దోహదం చేసింది. ఆ శ్రామికులలో అత్యధికులు పేదలు, మహిళలు. అయినా 'ఉపాధి హామీ' తమకు కల్పించిన సాధికారతతో వారు అధికారులను ప్రశ్నించారు, అవినీతిని బహిర్గతం చేశారు, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యం అపూర్వంగా అమలయింది. తత్ఫలితంగా సామాన్య పౌరులు స్థానిక పాలనా నిర్ణయాలను ప్రభావితం చేశారు. నిజమైన స్వపరిపాలనను సాధించుకున్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 'ఉపాధి హామీ'కి ఎటువంటి మినహాయింపులు లేని మద్దతునిచ్చారు. అన్నివిధాలా ప్రోత్సహించారు. ఎటువంటి రాజీలకు తావులేకుండా ప్రజల హక్కులను పరిరక్షించారు. ఆ సంక్షేమపథకం పేదల జీవితాలలో శ్రేయో వెలుగులను నిండుగా ప్రసరించేలా చేశారు.

గత రెండు దశాబ్దాలలో 'ఉపాధి హామీ' తెలుగు రాష్ట్రాల గ్రామీణ జీవన పరిస్థితులను మౌలికంగా మార్చివేసింది. సామాన్యులకు జీవన భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాలలో కాయకష్టంతో బతికే కుటుంబాలకు ఏటా 100 రోజుల ఉపాధికల్పనకు హామీ పడింది. స్వల్పకాలిక వేతనాలు సమకూర్చడంతో పాటు మరెన్నో సత్ఫలితాలను సాధించింది. గ్రామీణ ఆదాయాలను పెంపొందించింది. జీవనోపాధికై పట్టణాలకు వలసపోవలసిన అగత్యాన్ని గణనీయంగా తగ్గించింది. మహిళలకు సాధికారత కల్పించింది. ఊరుమ్మడి ఆస్తులను సృష్టించింది. తద్వారా వ్యవసాయ సుస్థిరతకు విశేషంగా తోడ్పడింది.

తాత్కాలిక నిరుద్యోగిత కాలంలో నగదు ఆదాయానికి భరోసా కల్పించిన 'ఉపాధి హామీ' లక్షలాది కుటుంబాలకు ఆదాయవనరుగా సార్థకమయింది. ఆదాయ భద్రత సమకూరడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా లేని కాలంలో సైతం గ్రామీణ శ్రామిక జనుల వినియోగ వ్యయాలకు సుగమమార్గాన్ని కల్పించింది. పంట వైఫల్యాల వెతలను తట్టుకునే సామర్థ్యాన్ని గ్రామీణ కుటుంబాలకు కల్పించింది. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు తమ వేతనాల పెంపుదలకై భూస్వాములతో బేరమాడుకునే శక్తిని చట్టబద్ధంగా కల్పించింది. గతంలో అతి తక్కువ కూలితో శ్రమదోపిడీకి గురైన భూ వసతి లేని పేదలు- భూస్వాముల ఒత్తిళ్లను తట్టుకుని నిలబడేలా చేయడంలో 'ఉపాధి హామీ' ఇచ్చిన ఆసరా అంతా ఇంతా కాదు. ఇదే ప్రధానంగా గ్రామీణ కార్మిక మార్కెట్లను పేదలకు సానుకూలంగా చేసిందనడంలో సందేహం లేదు.

'ఉపాధి హామీ' స్థానంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ-రామ్-జీ వ్యవసాయ పనుల కాలంలో ఆ పథకం అమలును నిలిపివేసింది. దీనివల్ల వేతనాల పెంపుదలకై భూ వసతిలేని వ్యవసాయ కూలీలు, మహిళా శ్రామికులు, సన్నకారు రైతులు భూస్వాములతో బేరమాడే సామర్థ్యం సన్నగిల్లింది. గ్రామీణ శ్రామికులకు ఉపాధి అత్యవసరంగా ఉన్న కాలంలో వారికి ఆ ఉపాధికల్పన అవకాశాలను నిరాకరించడం ద్వారా వ్యవసాయ వేతనాలను భూస్వాములకు మాత్రమే అనుకూలంగా ఉండే పరిస్థితిని కొత్త బిల్లు కల్పించింది.

గ్రామీణ శ్రామికుల వేతనాలను పెంపొందించడంతో పాటు నీటి నిల్వ నిర్మాణాలు, సాగునీటి తటాకాలు, చెక్ డ్యామ్‌లు, నేల సంరక్షణ పనులు, తోటలు, గ్రామీణ రహదారులు మొదలైన సాముదాయిక ఆస్తులను కూడా 'ఉపాధి హామీ' విస్తృతంగా సృష్టించింది. నీటివసతి తక్కువగా ఉన్న ప్రాంతాలలో భూగర్భ జలాలను పునశ్శక్తిమంతం చేయడం, వ్యవసాయ బావుల పునరుద్ధరణకు తోడ్పడం ద్వారా అనావృష్టి రోజుల్లో సేద్యపు పనులు కొనసాగేందుకు 'ఉపాధి హామీ' తోడ్పడింది. తద్వారా ఆ సంక్షేమ పథక తక్షణ లబ్ధిదారులు ప్రయోజనం పొందడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు సుస్థిరత సాధిందేందుకు, వాతావరణ మార్పులను తట్టుకునేందుకు దోహదం జరిగింది.

'ఉపాధి హామీ' పనుల్లో మహిళలు అత్యధికంగా పాల్గొనడం ఆ పథక సార్థకతను నిర్వచించే మరొక ఘన విజయం. సమాన వేతనాలు, స్థానికంగా ఉపాధి లభ్యత మూలంగా మహిళలు మున్నెన్నడూ లేని విధంగా గ్రామీణ ఉత్పాదక కార్యకలాపాల్లో పాల్గొనేందుకు దారితీసింది. 'ఉపాధి హామీ' ఆదాయం స్వల్పమే అయినప్పటికీ తమ కుటుంబ వనరులపై మరింత నియంత్రణ సాధించేందుకు చాలా మంది గ్రామీణ మహిళలకు వెసులుబాటు కల్పించింది.

వికేంద్రీకరణకు ప్రాధాన్యమిస్తున్న డిమాండ్-ఆధారిత 'ఉపాధి హామీ' చట్టం స్థానిక స్వపరిపాలనను పటిష్ఠపరిచింది. స్థానిక అవసరాలకు ప్రాధాన్యమిచ్చి, వాటి ప్రాతిపదికన 'ఉపాధి హామీ' పనులకు ప్రణాళికలు రూపొందించి, వాటి అమలును పర్యవేక్షించడం వల్ల గ్రామ పంచాయత్‌ల పాలనా సామర్థ్యాలు మెరుగుపడ్డాయి. పాలనా వ్యవహారాలలో పారదర్శకత కూడా పెరిగింది. సామాజిక తనిఖీలు దృఢంగా ఉన్నచోట పాలనా వికేంద్రీకరణ మరింత మెరుగైన ఫలితాలను సాధించింది. కరువు పీడిత మండలాల్లో నీటి సదుపాయాలు మెరుగుపడ్డాయి. వ్యవసాయ ఉత్పత్తులను పొలం నుంచి మార్కెట్‌కు చేరవేసేందుకు రహదారుల నిర్మాణం జరిగింది. ఊరుమ్మడి అవసరాలను తీర్చే ఆస్తులు పెంపొందాయి.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

### అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు

భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృషా?రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారుల తమ అనుభవాల పంచుకున్నారు.

అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందరరేగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## జగన్ బంధువు అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగన్ బంధువు అర్జున్ రెడ్డి విచారణ ముగిసింది. అర్జున్ రెడ్డి, వైకాపా నాయకులు స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టినందుకు 2024లో సిరిగిరి అర్జున్ రెడ్డిపై కేసు నమోదు చేశామని గుడివాడ టు టౌన్ సీఐ హనీష్ తెలిపారు. ఇటీవల ఆయనకు 41ఏ నోటీసులిచ్చామని, కేసు విషయమై విచారించినట్టు చెప్పారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

కొడాలి నాని అనుచరుడు అరెస్ట్

మరోవైపు వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు కూనసాని వినోద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నందున అతడిని గుడివాడ వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వినోద్ నుంచి రూ.50వేల నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా జూద శిబిరాలు నిర్వహించినట్లు అతడిపై ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఆ శిబిరాలు నిర్వహిస్తుండటంతో పోలీసులు వినోద్‌పై కేసు నమోదు చేశారు.

## నబీన్ నాయకత్వంలో భాజపా మరింత అభివృద్ధి చెందాలి: సీఎం చంద్రబాబు

దిల్లీ: భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ



మరింత అభివృద్ధి చెందాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను దిల్లీలో కలిసి అభినందించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.

"ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌ను కలసి అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన యువకుడు, ఉత్సాహవంతుడు. వరుసగా ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇది దేశానికి కూడా చాలా కీలకమైన సమయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తింపు పొందే స్థాయికి తీసుకువచ్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్.. అది నరేంద్ర మోదీ. అలాంటి పార్టీకి ఈరోజు నబీన్ కీలక బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదం. వారి నాయకత్వంలో దేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షిస్తూ, మనసూర్తిగా అభినందనలు తెలుపుతున్నా" అని చంద్రబాబు తెలిపారు.

## 'ఎక్స్'లో మోదీ హవా.. టాప్ టెన్ పోస్టుల్లో 8 ప్రధానివే

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉంటారు. విదేశాల సందర్శనలు, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను 'ఎక్స్'(%శ%) లో పంచుకుంటారు. తాజాగా ఎక్స్ నిర్వహించిన "మోస్ట్ లైక్డ్" సర్వేలో మోదీ హవా కొనసాగుతోంది. గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్‌లు పొందిన 10 ట్వీట్లలో 8 ట్వీట్లు ప్రధానివే ఉన్నట్లు సోషల్ మీడియా సంస్థ వెల్లడించింది. వీటిలో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు ప్రధాని భగవద్గీత (రష్యా ఎడిషన్)ను బహుమతిగా ఇచ్చిన పోస్టు 6.7 మిలియన్ల వ్యూస్, 2లక్షలకు పైగా లైకులతో మొదటి స్థానంలో ఉంది. మిగిలిన స్థానాల్లో పుతిన్ పర్యటనకు సంబంధించిన రెండు పోస్టులు, వేదమూర్తి దేవవ్రత్ గురించి చేసిన పోస్టు, అయోధ్యలో ధ్వజారోహణ పోస్టు, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్‌కు వివాహ శుభాకాంక్షలు చెప్పిన పోస్టు, టీ20 వరల్డ్ కప్‌లో భారత అంధ మహిళల క్రికెట్ జట్టు విజయం సాధించిన పోస్టు, ప్రధాని ఒమన్‌కు వెళ్లినప్పుడు అక్కడి ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పురస్కారం అందించిన పోస్టు ఉన్నాయి.

## ఆ వీడియో మాయలో పడొద్దు: రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

మొదటి పేజీ తరువాయి

పలు సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని తాను సూచిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియో ఫేక్ అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టాలని తాను ఎప్పుడూ చెప్పనని.. ఇటువంటి డీప్‌ఫేక్ వీడియోల మాయలో పడొద్దని ప్రజలకు సూచించారు. వైరలైన వీడియో లో అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది. ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి స్క్రీన్‌పై కనిపిస్తున్న లింక్‌పై క్లిక్ చేయమని వీక్షకులను కోరుతున్నట్లు చూపిస్తోంది. "ఇప్పటికే చాలామంది పెట్టుబడిదారులు ఇందులో చేరి, నెలకు రూ.10 లక్షల వరకు సంపాదిస్తున్నారు. ఎక్కువ మంది దీనిలో చేరుతున్నందున రిజిస్ట్రేషన్లను నేటితో ముగిస్తున్నాం. అందుకే ఇందులో చేరాలనుకునేవారు వీడియో కింద కనిపిస్తున్న లింక్ ద్వారా వెంటనే చేరండి" అని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది.

మీకు ఓ వీడియో చూపిస్తాం.. మానవత్వం ఏమిటో చెప్పండి!

ఈ వీడియోపై సుధామూర్తి స్పందిస్తూ..డీప్‌ఫేక్ వీడియోలపై ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టాలని ఎవరికీ సూచించనని.. ఇటువంటి వీడియోలు చూసి ఎవరూ మోసపోవద్దని కోరారు. వాటి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## శబరిమల బంగారం చోరీ కేసు..

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్‌ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టైన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇనార్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు

నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా?: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు."ఈ ప్రాజెక్టులతో ఏపీ యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు అందించే అవకాశముంది. యువత భవిష్యత్తుపై జగన్‌కు ఇంత ద్వేషమెందుకు? రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాలను అడ్డుకోవాలనే ఆలోచన సబబా?" అని లోకేశ్ నిలదీశారు.


## క్రీడా పోటీల్లో ఓల్డ్ టౌన్ విద్యార్థులు విజయం



**తెలుగు-వెలుగు,తూ.గో జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సంసద్ ఖేల్ మహోత్సవం లో భాగంగా మండల స్థాయిలో ఈ నెల 17,18 న జరిగిన వివిధ క్రీడా పోటీల్లో స్థానిక పాతవూరు పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ చాటారు.క్రీడా పోటీల్లో ఖో ఖో గర్ల్స్ విభాగంలో ప్రథమ స్థానం, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటారు.ఇక బాలుర బాస్కెట్బాల్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి తమ క్రీడా ప్రతిభ చాటారు.2025 రాష్ట్రస్థాయి పోటీలకు 9వ తరగతి టి సిరిదేవి అర్హత సాధించడం జరిగింది.కాగా విజయానికి గైడెన్స్ అందించిన జి పట్టాభి, బి హరి ప్రసాద్, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన పీడీ కె శివశంకర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె సుజాత ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం జి సత్తిరెడ్డి, బివి పద్మ కుమారి, బి హరి ప్రసాదరావు, కె పద్మావతి, ఏ శ్రీలత, డి శేషాయమ్మ, కె సూర్య సతీష్ రాజా నాయుడు, ఎం సురేష్, ఎండి సఫీర్ మహమ్మద్, వివి సత్యనారాయణ మూర్తి, డి స్రవంతి, కాలేషా, కె విజయ కుమారి, ఎన్ ప్రశాంతి,పి మణికంఠ కుమార్, టి ఉమ, ఎం అనిరుధ్,ఎం మాలతి తదితరులు పాల్గొన్నారు.

## నిజాలు రాస్తే నిట్టూర్ కం...!

- రాజకీయాలలో మేమే ఉండాలి...
- వారికి బజన చేయాలి...చాడీలు చెప్పే వారికే విలువలు...
- ముక్కు సూటిగా మాట్లాడేవారు.. మూరు?డు
- నేటిరాజకీయలో జరుగుతున పాటలు...





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
ప్రతి నిత్యం మాకు అనుకూలంగా రాయాలి. నేర్చుకో... మా నైజాన్ని చరిత్రలో చోటు చేసుకునే విధంగా రాయటం. అలవాటుగా మార్చుకో వాళ్ల ప్రచార పఠోటం బహు గొప్పగా ఉండాలి కాస్తంత నిజాలు రాసిన నా స్వామి రంగా చెప్పనలవి కాదు. వారి బిహెవింగ్ అప్పుడు బయటపడుతుంది .ఉన్న మాట అంటే ఆ మహానేతలకు సరిపడదు... ఉలుకు గులుకు కలవుసి గురుగా చూస్తుంటారు. ఎప్పుడు మేమే ఉండాలి మేమే గెలవాలి మా కుటుంబ సభ్యులే కాదు మా కులం వాళ్లే ఉండాలి.. మా చెప్పు చేతుల్లో ఉండే వాళ్లే మాకు కావాలి... తెలుగు రాష్ట్రాలలో ఈ వ్యవహారం స్వైర విహారమవుతుంది. కలాన్ని నిజం లో ముంచి రాసే వాళ్ళు ఎప్పుడు ఎవరికి దాసులు కారు ... నిజం నిర్భయం వాస్తవం ఎప్పటికీ తారాజువ్వల లాగే ఉంటాయి
. ఈరోజు వాళ్లదే కావచ్చు ఆధిపత్యం కానీ మరో రోజు ఉంటుంది కొందరికి అగ్ర పీఠం... పదవులు దర్పము అధికారం ఇవన్నీ ఒకరు ఇచ్చినవే.. మరి ఎందుకు ఈ తతంగం...

## ఘనంగా మెహర్ బాబా ఆలయ వార్షికోత్సవం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/పందలపాక):**
బిక్కవోలు మండలం పందలపాక సరిసల్లిపేట అవతార్ మెహర్ బాబా ఆలయ ఐదో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బాబా చిత్రపటంతో మహిళలు సంకీర్తనలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా మందిరం ప్రత్యేక అలంకరణ చేసి అనంతరం ఆశ్రమం వద్ద జెండా ఆవిష్కరించి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నసమారాధన లో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

## డివిజన్ ల పేరుతో కేపీహెచ్బీ కాలనీ ని మూడు ముక్కలు చేయొద్దు...

– గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలిపిన కాలనీవాసులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జిహెచ్ఎంసి డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరొందిన కేపిహెచ్బి కాలనీని విభజించి మూడు ముక్కలు చేయవద్దు అని కెపిహెచ్బి కాలనీ మొదటి రోడ్డు గాంధీ బొమ్మ దగ్గర కెపిహెచ్బి కాలనీ వాసులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు.
కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి నుంచి కల్వరి టెంపుల్ వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్ అని, బాలాజీ నగర్ డివిజన్ అని, వసంత నగర్ డివిజన్ అని మూడు ముక్కలుగా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 46 సంవత్సరముల క్రితం ఆవిర్భవించిన కేపీహెచ్బీ కాలనీ అస్తిత్వం కోల్పోతుందని అలా కాకుండా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 నుంచి జేఎన్టీయూ రోడ్డు వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్ -1 గా, జేఎన్టీయూ రోడ్డు నుంచి కల్వరి టెంపుల్ ముందు రోడ్డు వరకు కెపిహెచ్బి కాలనీ డివిజన్- 2 గా చేయాలని కాలనీవాసులందరూ ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, జె ఎస్. నారాయణరావు, రాచకొండ భాస్కర్, ముప్పాళ్ళ సాంబశివరావు, గాలి బాలాజీ, శరత్ బాబు, షేక్ మహబూబ్, అకనంబట్టు కుమార్ రెడ్డి, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, అట్లూరి దీపక్ చౌదరి, ప్రసాద్, అంజి, గోవర్ధనాచారి, ఆర్కే చౌదరి, పట్లోళ్ల సాయినాథరెడ్డి, తులసి రెడ్డి, ఆర్ వి సత్యనారాయణ, మదన్,
వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, నంద్యాల రవి, నరసింహులు, శ్రీనివాస్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, గంధం కరుణాకర్ నాయుడు, కోక్కిలగడ్డ ఫణికుమార్, దొడ్డి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈ కార్యక్రమానికి వచ్చి సంఘీభావాన్ని తెలియజేశారు.

## హరినామ సంకీర్తనలతో గ్రామాల్లో హరిదాసుల సందడి

– హరిదాసుల అక్షయ పాత్రలో బియ్యం పోస్తే పాపాలు పోతాయని ప్రతీతి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి, అనపర్తి (సత్తి వెంకట రెడ్డి,ప్రత్యేక వార్త):**
ధనుర్మాసం మొదలైతే చాలు హరిదాసులు గ్రామాల్లో సందడి చేస్తారు. హరినామ కీర్తనలు, కథా గానం చేస్తూ ఇంటింటా అడుగుపెట్టే హరిదాసుకి ఓ ప్రత్యేకత ఉంది. సంక్రాంతికి సాక్షాత్తు శ్రీకృష్ణుడే హరిదాసు రూపంలో ఇంటికి వస్తాడని ప్రతీతి. తంబుర మీటుతూ చిడతలు వాయిస్తూ హరినామ సంకీర్తనలతో హరిదాసులు వీనుల విందు చేస్తారు. సంక్రాంతి పండుగను నెల ముందుగానే గుర్తుచేస్తూ సంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తారు. హరిదాసులను శ్రీ మహావిష్ణువు ప్రతిరూపాలుగా పిలుస్తారు.సూర్య భగవానుడి ప్రసాదించిన అక్షయపాత్ర శిరసుపై ధరించి పంచలోహ పాత్రగా భావిస్తారు. ధనుర్మాసం నెల రోజులు సూర్యోదయానికి ముందే శ్రీకృష్ణ గోదాదేవిని స్మరించి తిరుప్పావై పఠించి అక్షయపాత్ర ధరించి హరిదాసు గ్రామ



సంచారం ప్రారంభిస్తారు. హరిదాసుల అక్షయ పాత్రలో బియ్యం పోస్తే మనకు తెలిసీ తెలియక చేసిన ఎన్నో పాపాలు తొలగిపోతాయని విశ్వాసం. భక్తులు ఇచ్చే దానధర్మాలు అందుకుని ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు కలగాలని హరిదాసులు దీవిస్తారు. నెల రోజులపాటు హరి నామానికి దానం చేసినందుకు చివరి రోజున స్వయం పాకానికి వచ్చి ధన, ధాన్య వస్తు దానాలను హరిదాసులు స్వీకరిస్తారు.

## వెంకటేశ్వర నగర్ కు చెందిన మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరిక...

– సాదరంగా ఆహ్వానించిన నాగినేని చంద్రకాంతరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్లోని వెంకటేశ్వర్లు చెందిన పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీ జీతం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన ఉమా యాదవ్, నీరజ, లక్ష్మి, మంజుల,వెంకటలక్ష్మి, టీ. మంజుల, యామిని, మంగ, ప్రసన్న గీత, యోగితా, అరుణ కుమారి, పుష్పలత, శిరీష గాయిత్రి, సుధా, భవాని, సునీత, రేణుక శ్రావణి, వనజ కాంగ్రెస్ పార్టీలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు చేతుల మీదుగా పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవ్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, భారతమ్మ తదితరులు పాల్గన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ కు తోటి ఉద్యోగుల వితరణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి డిపోలో విధులు నిర్వర్తిస్తూ అకాల మరణం చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఏ. సతీష్ కుమార్ కుటుంబ సభ్యులకు డిపో లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు భరోసాను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. తోటి ఉద్యోగుల ద్వారా వసూలు చేసిన 1,50,000 రూపాయలు డిపో అధికారులైన డిపో మేనేజర్ హరి, శ్రీలత చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా డి ఎం హరి మాట్లాడుతూ డిపో ఉద్యోగస్తులు స్పందించిన తీరును ప్రశంసిస్తూ ఓదార్చే మనస్సు కన్నా సహాయం చేసే చేతులు మిన్న చెబుతూ సమాజంలోని తోటి వారికి ఆపద వచ్చినప్పుడు మేమున్నాం అనే భరోసానిచ్చే మనసులు నేడు కరువయ్యారు అన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కారణం అయిన ఎం ఐలయ్య ,దాసరి లక్ష్మయ్య,పి శేఖర్ ,అక్బర్ ,ఎన్ ఆర్ శీను ,
సాయిలు మిగతా ఉద్యోగస్తులను డిపో మేనేజర్ మనస్ఫూర్తిగా అభినందించారు.

## స్కూల్ వ్యాను డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రాండంగా కొన్ని స్కూలు వ్యాన్ డ్రైవర్ లకు అకస్మాత్తుగా డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. స్కూలు బస్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ లకు కూకట్పల్లి ట్రాఫిక్ పోలీసు లు హెచ్చరికలు జారీ చేశారు. మద్యం



సేవించి పాఠశాలలకు సంబంధించిన బస్సులను వ్యాన్లను ఇతర వాహనాలను నడప వద్దని అలా చేస్తే సదరు డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కూకట్పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

– చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానేముగింపు

పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. ఉక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడారు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివేదిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లీమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి-జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

## సగర సంగం అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి... పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జగద్గిరిగుట్ట సగర ఉప్పరసంఘం అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ సభ్యులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా



అరికెపూడి గాంధీ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సగర ఉప్పర సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మీరు కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్ , ప్రధాన కార్యదర్శి భీమయ్యా సాగర్ కోశాధికారి వెంకట రమణ , స్టీరింగ్ సభ్యులు రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, గంగాధర్, దయాసాగర్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బాల్ రాజు, కృష్ణ మురళి, చంద్రశేఖర్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి స్వాగతం

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/ రాజమహేంద్రవరం):**
ఏపీ రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరంలో పర్యటించి ప్రారంభోత్సవ,విద్యార్థులతో ముఖాముఖి వంటి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు కూటమి నేతలు ఘన స్వాగతం



పలికారు.అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యువ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఎయిర్ పోర్ట్ లో నారా లోకేష్ కు స్వాగతం పలకగా నవ్వుతూ,ఆప్యాయంగా ప్రత్యేకంగా పలకరించడం తో ఈ దృశ్యం అందరినీ ఆకర్షించింది.

# చట్టాన్ని దిక్కరిస్తే పోలీస్ లకు ఫిర్యాదు ఇస్తాం

- పోలీసులు తప్పు చేస్తే ఎవరికీ చెప్పుకోవాలి
- కానూన్ కాకీలకు చుట్టమా..?
- వికారాబాద్ టౌన్ లో హిందువుల ఇళ్ల మధ్య అక్రమ చేర్చి నిర్మాణం
- భజరంగ్ ధల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ యు. శివరాములు





**తెలుగు వెలుగు : వికారాబాద్, డిసెంబర్ 19.** చట్టం అందరికి సమానం అంటూ వేదికలమీద ఊకధంపుడు ఉపన్యాసాలు చేస్తూ... ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చెప్పే మాటలన్నీ ఒట్టి భూటకాలేనని నిరూపించే సంఘటన వికారాబాద్ పట్టణం సూర్య ప్రకాష్ శాటిలైట్ టౌన్షిప్ కాలనిలో చోటు చేసుకుంది. ఈ విషయమై శు క్రవారం భజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ యు. శివరాములు తెలిపిన వివరాలు...

వికారాబాద్ పట్టణ పోలీస్ కాలనీని 2004 సంవత్సరంలో అప్పటి ఎస్పీ సూర్య ప్రకాష్ 45 ఎకరాల భూమిలో పోలీసు అధికారులకు 515 ప్లాట్స్ చేసి సిబ్బందికి కేటాయించారు. ఈ యొక్క కాలనీలో 2004 సంవత్సరం నుండి ఇప్పటివరకు, ఒక రెండు వందల కుటుంబాలు ఇళ్ళు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, సూర్య ప్రకాష్ కాలనీ లోని సొసైటీ భూమిలో భౌవిషత్ అవసరాలకు, కొంత కాళీ స్థలాన్ని వదిలారు. ఈ స్థలంలో మందిర్, మస్జీద్, చర్చ్ నిర్మాణాలకు ఒక్కో కమ్యూనిటీకి 200 గజాల భూమిని వదిలి నట్లు అప్పటి కాలనీ కమిటీ తీర్మానించి నట్లు తెలిపారు. గత జూన్ మాసంలో సొసైటీ భూమిలోని 400 గజాల భూమిలో సొసైటీ కార్యాలాయం కోసం హాల్ నిర్మిస్తున్నామని, కాలనీ అధ్యక్షులు గిరివాచారి చెప్పి ప్రారంభించారని, అక్టోబర్ మాసంలో అట్టి నిర్మాణంపై శిలువ పెట్టేసి ఇది చర్చి కోసం నిర్మిస్తున్నామని, కాలనీవాసులు పోలీసు సిబ్బంది ఏఆర్ ఎఎస్ఐ లు సంజీవ, ప్రకాష్, నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కలసి తామే నిర్మిస్తున్నట్లు చెప్పడం చర్చనీయాంషమైనదని, కాలనీలో సొసైటీ నామ్స్ ప్రకారం అందరూ కలిసి సొసైటీ తీర్మానం చేసి ఏదైనా పనిని ప్రారంభించాలి, కానీ సొసైటీ కార్యాలయం నిర్మిస్తున్నామని అందరి సభ్యులను నమ్మించి సభ్యులకు తెలుపకుండా, తీర్మానం చేయకుండా కాలనీ సభ్యులను మభ్యపెట్టి చర్చిని నిర్మాణం చెప్పట్టిన నలుగురు వ్యక్తులుకు మద్దతు తెలిపిన సొసైటీ అధ్యక్షులు హెడ్ కానిస్టేబుల్ గిరివా చారి, ప్రధాన కార్యదర్శి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు లపై తగు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మున్సిపల్ కమిషనర్ ని గతంలో కోరినట్లు తెలిపాడు. అక్టోబర్ 4వ తేది న అక్రమంగా చర్చి నిర్మిస్తున్నారని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ సూర్య ప్రకాష్ కాలనీవాసులు ఫిర్యాదు చేయగా, మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసిన నోటీసు ను నిర్మాణం జరుగుతున్న 6 పిట్ల ఎత్తుకు నిర్మించిన గోడకు అతికించి అక్కడ ఉన్న వ్యక్తులకు అందించారు. అయినా నిర్మాణం పనులు ఆగడం లేదు. నిర్మాణం చేపడుతున్న వ్యక్తులు కూడా క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందినవారు కాదు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు. కావడం విడ్డురామ్. ఎస్సి రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం పొందిన వ్యక్తులు, వారికీ జన్మించిన పిల్లలు అందరు ఎస్సి ధ్రువ పత్రంద్వార కొలువులు, రాయితీలు పొందిన వారు కావడం విచిత్రం మని అయన అన్నారు. చర్చిని నిర్మించకుండా అడ్డుపడిన వారి ఇండ్ల పైకి వెళ్లి భేదిరింపులకు దిగడం పట్ల హిందూ సంఘాలు ఆందోళన లు చేపట్టనున్నట్లు అయన తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణం జరుగుతుందని, రాత్రి వేళలో 11 నుంచి ఉదయం 5 గంటల వరకు రోజు నిర్మాణం పనులు దొంగ చాటుగ కొనసాగిస్తూ డిసెంబర్ 25 క్రిష్టమస్ ప్రార్ధనలకు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. ప్రార్ధనలు చేస్తాం ఏం పీక్కుంటారో పీక్కోమని సంజీవ తో పాటు ముగ్గరు సభ్యులు కాలనీ సభ్యులను బెదిరిస్తూ. వికారాబాద్ లోని పాస్టర్లను పిలిపించుకొని హంగామా సృష్టిస్తున్నారు.

రాజకీయ అండ దండలు మాకు ఉన్నాయంటూ, కాలనీ లోని హిందూ సభ్యులను భయభ్రాంతు లకు గురి చేసి చర్చిని ప్రారంభించాలని ప్రయత్నిస్తున్నారని, ఈ నలుగు వ్యక్తుల కుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించాలని, నిజానికి 30% క్రిస్టియన్ జనాభా కాలనిలో ఉంటే చట్ట ప్రకారం వారికీ ఉన్న క్రిస్టియన్ కులము బీసీ "సీ " ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల సమక్షంలో నిర్ధారణ చేసి ప్రభుత్వం నిబంధనల ప్రకారం మున్సిపల్ అనుమతి పొంది, నిర్మించు కుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఎస్సి రిజర్వేషన్ పైన పొందిన అన్ని లబ్ధిలు తిరిగి ప్రభుత్వానికి చెల్లించేవరకు వదలమణి, చట్టం అందరికి సమానం అనే ప్రభుత్వ అధికారులు అక్రమాలకు పాల్పడితే ఎలా అని ప్రశ్నిచ్చాడు. సామాన్య ప్రజలకు కానూన్ వర్తిస్తుంది. పోలీసులకు చట్టం చుట్టమా...

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హిందూ ధార్మిక సంఘాలను ఏకం చేసి ఆందోళనలు చెపడతామణి శివరాములు హెచ్చరించారు.

కాలనీ అధ్యక్షుడు గిరివాచారి, కార్యదర్శి శ్రీనివాస్ వివరణ:

2017- 2019 లలో కాలనీ ప్రజల సౌకర్యార్థం మా కాలనీలోని మిగులు భూమిలో భవిష్యత్తులో తమ ప్రార్ధన మందిరాలు నిర్మించుకునేందుకు హైందవులకు 220 గజాలు, ముస్లింలకు 220 గజాలు, క్రైస్తవులకు 220 గజాలు తీర్మానించాం. గత కొన్ని నెలలుగా కొందరు క్రైస్తవులు వారికి కేటాయించిన 220 గజాల స్థలంలో చర్చి నిర్మించుకోవడం గమనించాం. ప్రభుత్వం మునిసిపల్ శాఖ అనుమతి తో నిర్మిస్తున్నారని భావించామని, కాలనీ అధ్యకుడు గిరివా చారి, కార్యదర్శి శ్రీనివాస్ లు తెలిపారు. తాజాగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి నోటీసు వచ్చేవరకు ఆ నిర్మాణానికి అనుమతులు లేవని మాకు తెలియలేదు. మేము ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉంటాం. ఆ కట్టడంపై మున్సిపల్ యంత్రాంగం గాని, ప్రభుత్వాధికారులు గానీ ఎటువంటి చర్య తీసుకున్నా వారికి మా కాలనీ కమిటీ నుండి పూర్తిగా సహకరిస్తాం అని వివరణ ఇచ్చారు.

# కోటపల్లి సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్యస్వామి పై హత్య యత్నం

- తీవ్రంగా కండించిన జంగమ సమాజం
- కోటపల్లి లో రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు
- నిందితులను పట్టుకుంటామన్న డిఎస్పీ
- గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు పోలీసు పీకేటింగ్
- బాధితున్న అస్పత్రిలో పరమార్శించిన ఎమ్మెల్సీ పిఎమ్ ఆర్





కోటపల్లి మండల కేంద్రంలో గత రాత్రి దుండగుల దాడిలో తీవ్ర గాయాలపాలైన సర్పంచ్ బస్సమ్మ భర్త సంగయ్య స్వామిని అపోలో ఆస్పత్రిలో పరామర్శించిన తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు. వైద్యులు, కుటుంబ సభ్యుల తో సంగయ్య స్వామి ఆరోగ్య పరిస్థితి పై ఆరా. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు.వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, సంగయ్య కుమారుడు శేఖర్, కుటుంబ సభ్యులు ఆయనతో ఉన్నారు.

**తెలుగు వెలుగు: వికారాబాద్ డిసెంబర్-19.** పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ భర్త పై హత్య యత్నం జరిగిన సంఘటన వికారాబాద్ జిల్లా కోటపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో జరిగింది. పోలీసులు ప్రతేక్ష సాక్షుల కథనం వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన జంగం. బసమ్మ భర్త జంగం. సంగయ్య స్వామి గెలుపొందారు. గురువారం వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న జంగం. సంగయ్య స్వామి అక్కడి నుండి హైదరాబాద్ వెళ్లి రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో కోటపల్లి కీ చేరుకున్నాడు. ఇంటికి కొద్దిదూరంలో కార్ పార్కింగ్ చేసి కిందకి దిగిన అయన పై ఇద్దరు ముసుగు ధరించిన వ్యక్తులు ఇనుప రాడ్స్ తో తల, ముఖం మీద విషక్షణ రహితంగా దాడిచేశారు. చలి కాలం కావడంతో వీధిలో అందరు తలుపులు వేసుకొని ఉన్నందున ఎవ్వరు అడ్డగించలేక పోయినట్లు తెలిపారు. ఈ క్రమంలో దెబ్బలకు తాళలేక అరవడంతో... ఒక మహిళ డోర్ తెరిచేసరికి ముసుగులో ఉన్న వారు పారిపోయినట్లు వివరించారు. కుటుంభ సభ్యులు వైద్యం కోసం హైదరాబాద్ ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించారు. శు క్రవారం ఉదయం గ్రామస్తులు బస్టాండ్ వద్ద రోడ్డు పై బైటాయించి రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళన చేస్తున్నవారితో డిఎస్పి శ్రీనివాసులు, సీఐ రామాంజనేయులు, ఎస్ ఐ శైలజ లు దాడికి పాల్పడిన నిందితులను రెండు రోజుల్లో పట్టుకుంటామని హామీఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆసుపత్రి లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తోపాటు పలువురు, నాయకులు పరమార్శించారు.

హత్యాయత్నం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి

సంగయ్య స్వామి పై దాడినీ ఖండిస్తూ జంగమ సమాజం తరపున వికారాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందరూ పాల్గొనాలని కోరిన జంగమ సమాజం.కోటిపల్లిలో జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన బసమ్మ భర్త సంగయ్య స్వామి పై కొందరు దుండగులు రాజకీయ కక్షతో రాత్రి సమయంలో దాడి చేసి చంపాలని చూసిన వారినీ వారి వెనుక ఉన్న నాయకులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన చేపడతామని జంగమ సమాజం తరపున హెచ్చరిస్తున్నారు. మేము మా సంఘం పక్షాన సంగయ్య స్వామి కుటుంబానికి అండగా ఉంటామని వీరశైవ సమాజం జంగం సమాజం వికారాబాద్ పక్షాన పత్రికాముకంగా తెలియజేశారు. సాయంత్రం ఐదు గంటలకు బసవేశ్వర విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి తదనంతరం హంతకులను శిక్షించాలని వీర శైవ జంగమ సంఘం పక్షాన వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

## ఈనెల 21న 186వ నగర సంకీర్తన

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 19:** జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఆదివారం ఉదయం 6-15 గంటలకు పట్టణంలోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో 186వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్ధన, శ్రీ కృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, శ్రీ లక్ష్మీ నరసింహ హారతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు వివరించారు. భక్తులు తమతోపాటు కుటుంబ సభ్యులతో పాల్గొని సంకీర్తన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.




## ట్రాఫిక్ సిఐ తిమ్మప్పను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తిమ్మప్పని బిజెపి రాష్ట్ర నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐని శాలువాతో సన్మానించారు. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న వివిధ ట్రాఫిక్ సమస్యలపై సవివరంగా చర్చించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సిఐ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సిఐ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి కూకట్పల్లి డివిజన్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,శంకర్ రెడ్డి, రమణారెడ్డి, దుర్గారావు, ప్రశాంత్ రావు, ఫణీంద్ర శేఖర్ రావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# " ప్రజావాణి " భారత దేశంలో ఎక్కడా అమలు జరగడం లేదు

- 74 శాతం సమస్యల పరిష్కారం గొప్ప విజయం
- ప్రజావాణి రెండవ వార్షికోత్సవ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణా రావు, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి

సీఎం ప్రజావాణి వంటి కార్యక్రమం భారతదేశంలో ఎక్కడా అమలు జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శు క్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణి రెండవ వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై భట్టి ప్రసంగించారు. ప్రభుత్వం, పాలన ప్రజల కోసమే అని సీఎం రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ సహచరులు అంతా కలిసి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి అని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. ప్రజల సమస్యలు విని పరిష్కారం చేయడానికి ప్రతి మంగళ, శుక్రవారాలు రెండు రోజుల పాటు క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకొని 74% సమస్యలు పరిష్కారం చేయడం గొప్ప విజయమని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజావాణి పెట్టడమే కాదు వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో దృష్టి సారించి ఉద్యోగ బృందం ప్రయత్నం చేయకపోతే 74% విజయం సాధ్యం కాదని తెలిపారు. ఇంకా పరిష్కారం కానీ పైప్ లైన్ లు వంటి అంశాలను పరిష్కరించే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఏ సంకల్పంతో ప్రజావాణిని ప్రారంభించామో ఆ లక్ష్యం నెరవేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం క్రమంతప్పకుండా కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం ఉన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన వారు ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు అని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణిలో విజయ గాధలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశు ద్ధితో పనిచేశారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చానని డిప్యూటీ సీఎం తెలిపారు. మా ఆలోచన, పాలన, వ్యవహారం అంతా ప్రజలకే అంకితం అని అన్నారు. రాష్ట్రంలోని సంస్థలు, వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలి అనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఏమాత్రం భయం లేకుండా ప్రజలు వారి సమస్యలు చెప్పుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రజావాణిని ఆశీర్వదించండి.. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు వెళదామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ ప్రజల సమస్యేల పరిష్కార వేదిక సీఎం ప్రజావాణి అని పేర్కొన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని వారు అన్నారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో సీఎం ప్రజావాణిలో ఒక లక్ష 07, 829 దరఖాస్తులు అందగా అందులో 64,623 దరఖాస్తులు పరిష్కారం అయ్యాయని, మిగతా 48, 064 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయని, సమస్యల పరిష్కారం 74% శాతం ఉందని తెలిపారు. సిబ్బంది, అధికారులు ఎంతో ఓపికతో ప్రజల సమస్యలు వింటూ పరిష్కారం చూపుతున్నారని చిన్నారెడ్డి అభినందించారు.సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజావాణి లక్ష్యాలను, సాధించిన పురోగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, హౌసింగ్ శాఖ కార్యదర్శి వీ.పీ. గౌతమ్, సీ జీ జీ చైర్మన్ రవి గుప్తా, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) మద్దతునిచ్చిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

సిపిఐ(ఎం) మద్దతునిచ్చిన అభ్యర్ధులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలుఇటీవల మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) బలపర్చిన అభ్యర్ధులను గెలిపించిన ప్రజానీకానికి పార్టీ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తున్నది. పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డులు సభ్యులకు అభినందనలు. డబ్బు, మధ్యం, రకరకాల ప్రభావాలు విచ్చలవిడిగా పనిచేస్తున్న ఈ ఎన్నికల్లో 19 జిల్లాల్లో 91 మంది సర్పంచ్లు, 124 ఉపసర్పంచ్లు, 1300 వార్డులకు పైగా వార్డు మెంబర్స్ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. గెలుపొందిన అభ్యర్ధులు గ్రామ అభివృద్ధికోసం, ప్రజలకు అండగా నిలబడుతూ సమస్యలు పరిష్కారం చేసే విధంగా పనిచేస్తూ, ప్రజా ప్రతినిధులుగా ఆదర్శవంతమైన పాత్ర నిర్వహిస్తారని ఆశిస్తున్నాం. అలాగే వామపక్ష పార్టీల తరపున గెలిచిన అభ్యర్ధులకు, ఓట్లు వేసిన ప్రజానీకానికి కూడా ధన్యావాదాలు తెలియజేస్తున్నాం. గ్రామాల్లో జరిగిన ఎన్నికల్లో కూడా కోట్లు, లక్షల రూపాయలు ఖర్చు పెట్టినట్లు వార్తలు వచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో బిఆర్ఎస్,కాంగ్రెస్ సర్దుబాటుతో గెలవడం, కొన్ని ప్రాంతాల్లో స్వంతంగానే గెలవడం జరిగింది. సిపిఐ(ఎం) బలంగా వున్న ప్రాంతాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి పార్టీలు కలసి ఓడించేందుకు పనిచేశారు. అయినా వీటన్నింటినీ ఎదుర్కొంటూ సిపిఐ(ఎం) విజయం సాధించిన పంచాయితీలు వున్నాయి. ఓటు అనేది సరుకుగా మారింది.

# అన్నదానం.. ఎంతో పుణ్యకార్యం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**

ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. పవిత్ర అమమాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పదిమందికి పంచి పెట్టడమే మహాదానమని అన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు, మతపరమైన సేవలకు తన నిబద్ధతను కొనసాగిస్తుంన్నారు. కార్యక్రమంలో రాఘవ, సతీష్, జగదీష్, ప్రవీణ్ యాదవ్, వీరేందర్, ఆవస్థి, రామేశ్వర్ మిశ్రా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సందెల విజయ్ కుమార్, నేతలు



**తెలుగు వెలుగుకాజీపేట, డిసెంబర్ 20**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ భవాని నగర్ కి చెందిన బైరపాక జయరాజు, భాగ్య కుమారుడు బైరిపాక హేమంత్ & సితార పెళ్లి రిసెప్షన్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్, మల్లయ్య గారు శేఖర్, అమిత్, బొందయ్య, ఇర్ఫాన్, కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబరు 19**

గ్రేటర్ వరంగల్ మొంథా తుఫాన్ బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. వరదల్లో ఇండ్లు డ్యామేజీ, ఇతర వస్తువులు కోల్పోయిన బాధితుల ఇంటికి రూ.15 వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చేందుకు నిధులు కేటాయించింది. మొత్తం 15 జిల్లాల్లో ఈ తరహా బాధితుల కోసం రూ.12 కోట్ల 99 లక్షలు విడుదల చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని 4 జిల్లాలకే అత్యధికంగా రూ.12 కోట్ల 12 లక్షలు ఇచ్చారు. గతంలో 2020-22 మధ్యలో రెండు, మూడుసార్లు వర్షాల కారణంగా వరంగల్ కాలనీల్లో వేలాది ఇండ్లు మునిగి గ్రేటర్ జనాలు నిరాశ్రు



లయ్యారు. అప్పటి బీఆర్ఎస్ పెద్దలు నగరంలో పర్యటించి హామీలు ఇచ్చారే తప్పితే నిధులు మాత్రం ఇవ్వలేదని, మొంథా తుఫాన్ బాధితుల పరామర్శకు అక్టోబర్ 31న వరంగల్ సిటీకి వచ్చిన సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కేవలం 11 రోజుల్లో నిధులు విడుదల చేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాతంత్ర ఆలోచన వేదిక ఫౌండర్ తుపాకుల దశరథం, ప్రోగ్రామర్ కన్వీనర్ పింగిలి అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు. మిగతా వారి కూడా త్వరలోనే పరిహారం అందుతుందని వారు పేర్కొన్నారు.కృతజ్ఞతలు సకాలంలో వరద ముంపు బాధితులను ఆదుకునేందుకు కృషిచేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ లో తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ పెట్టకపోవడం దుర్మార్గం

» తెలంగాణ లఘు చలన చిత్ర సాంస్కృతిక సమితి అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**



హైదరాబాద్ లో ప్రారంభమైన ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ లో తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ పెట్టకపోవడం దుర్మార్గం అని తెలంగాణ లఘు చలన చిత్ర సాంస్కృతిక సమితి అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్ మండిపడ్డారు. హైదరాబాద్, బషీర్ బాగ్, సమితి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో గొల్లపల్లి దయానంద్ మాట్లాడుతూ సొమ్ముఒకరిది ...సోకు ఒకరిది అన్నట్టు తెలంగాణ ప్రభుత్వ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ కోసం 30 లక్షలు కేటాయించిందని, జ్యూరీ కమిటీలో ఒక్కరు కూడా తెలంగాణ వారు లేరని, తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ కూడా ప్రదర్శన కోసం ఎంపిక చేయలేదని వాపోయారు. లక్షలు ఖర్చుపెట్టి సందేశాత్మక, విలువలతోకూడిన అనేక షార్ట్ ఫిలిమ్స్ తెలంగాణ కళాకారులూ తీసారని, వాటిని పరిగణలోకి తీసుకోకపోవడం విచారకరం అని అన్నారు. కొన్ని పారా మీటర్స్ ఉంటాయని తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ ఎంపిక చేయకపోవడం తెలంగాణ అస్థిత్వాన్నే దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ కళాకారులపై వివక్ష చూపితే సహించేదిలేదని, తెలంగాణ వారికీ జ్యూరీ కమిటీలో స్తానం కల్పించి, తెలంగాణ కు చెందిన షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శనకు అవకాశం కల్పించాలని గొల్లపల్లి దయానంద్ డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సమితి నేతలు గజ్జల రమేష్, లెనిన్ బాబు, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో అమలవుతున్న ఆర్ యు ఎస్ ఏ 2.0 (రిసెర్చ్ & ఇన్నోవేషన్) ప్రాజెక్టుల గడువు పెంచాలని కేంద్ర విద్యామంత్రికి వినతి

» 50 కోట్ల పరిశోధన ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మరో ఏడాది గడవు పొడిగించాలని కోరిన ఎంపీ డా.కడియం కావ్య
» మార్చి 2026 గడువుతో పనులు ఆగిపోయే ప్రమాదముంది
» 75 మంది రీసెర్చ్ స్కాలర్స్, 42 ప్రాజెక్టుల భవిష్యత్తుపై ఎంపీ ఆందోళన
» » వరంగల్‌ను పరిశోధనలకు%-% నూతన ఆవిష్కరణల హబ్ గా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం
» వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 19**



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలుసుకుని, వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో అమలవుతున్న ఆర్ యు ఎస్ ఏ 2.0 (రిసెర్చ్ & ఇన్నోవేషన్) ప్రాజెక్టుల గడువు పెంచాలని వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. కాకతీయ యూనివర్సిటీలో ఆర్ యు ఎస్ ఏ 2.0 కింద మొత్తం 50 కోట్లు మంజూరు కాగా, ఇందులో 35 కోట్లు పరిశోధన ప్రాజెక్టులకు, 15 కోట్లు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఉద్యోగ అవకాశాల పెంపు & ఇన్నోవేషన్ హబ్ (కే-హెచ్ యు బి) కోసం కేటాయించారని ఎంపీ డా.కడియం కావ్య, కేంద్ర మంత్రికి వివరించారు. 2024 జూన్‌లోనే పరిపాలనా అనుమతులు లభించడంతో ప్రస్తుతం 5 రీసెర్చ్ సెంటర్లు, 37 వ్యక్తిగత పరిశోధన ప్రాజెక్టులు క్రియాశీలంగా కొనసాగుతున్నాయని, 75 మంది రీసెర్చ్ ఫెలోస్ నియమితులయ్యారని తెలిపారు. అలాగే 9.4 కోట్లతో సివిల్ పనులు, ఐసీటీ, ల్యాబ్ పరికరాల కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.అయితే, ప్రస్తుత మార్చి 31, 2026 గడువు ఈ విస్తృత పరిశోధన, మౌలిక వసతుల పనులు పూర్తయ్యేందుకు సరిపోదని, అందుకే గడువును మార్చి 31, 2027 వరకు పొడిగించాలని ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. గడువు పెంపుతో నిధుల సమర్థ వినియోగంతో పాటు పరిశోధన ఫలితాల సాధన విద్యార్థులు - పరిశోధకులకు దీర్ఘకాల ప్రయోజనాలు కలుగుతాయని ఎంపీ స్పష్టం చేశారు. గడువు పెంచకపోతే వరంగల్ యువత, పరిశోధకులు నష్టపోయే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. వరంగల్‌ను పరిశోధనలకు, నూతన ఆవిష్కరణల హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని డా. కడియం కావ్య పేర్కొన్నారు.

# అమెరికన్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్‌లో మీర్జా సల్మాన్ బేగ్ మాస్టర్స్ డిగ్రీ

» యుయస్ లోని లిండ్సే విల్సన్ కాలేజీ నుండి గ్రాడ్యుయేట్ చేసిన గర్వించదగిన యువకుడు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**



వరంగల్, తెలంగాణ వరంగల్‌లోని శాంతి నగర్ ప్రాంతానికి చెందిన మీర్జా సల్మాన్ బేగ్ అనే యువకుడు అమెరికాలోని ప్రముఖ లిండ్సే విల్సన్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీని విజయవంతంగా పొందాడు. మీర్జా యాకూబ్ బేగ్ కుమారుడైన సల్మాన్ సాధించిన ఈ అత్యద్భుత విజయం అతని వ్యక్తిగత కృషి, అంకితభావానికి నిదర్శనం మాత్రమే కాదు, మొత్తం వరంగల్, తెలంగాణ యువతకు ఒక ప్రకాశవంతమైన నక్షత్రం వంటి ఉదాహరణగా నిలుస్తుంది. మీర్జా సల్మాన్ బేగ్ తన విద్యా ప్రయాణాన్ని వరంగల్‌లోని స్థానిక కళాశాలల నుండి ప్రారంభించాడు, అమెరికన్ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందడానికి, అతను జిఆర్ఇ మరియు టి.ఓ.యఫ్.యల్. వంటి పరీక్షలలో అద్భుతమైన ఫలితాలను పొందాడు. కఠినమైన ప్రయాణం తర్వాత లిండ్సే విల్సన్ కాలేజీలో ప్రవేశం పొందాడు. ఈ కళాశాల అత్యాధునిక బోధనా సౌకర్యాలు, అగ్రశ్రేణి కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌లకు ప్రసిద్ధి చెందింది, ఇక్కడ సల్మాన్ కృత్రిమ మేధస్సు (ఎఐ), డేటా సైన్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాలలో నైపుణ్యం కలిగి ఉన్నాడు. వారి డిగ్రీ సర్టిఫికేట్ వారు తమ కోర్స్‌వర్క్‌ను ఉన్నత ప్రమాణాలకు పూర్తి చేసినట్లు స్పష్టంగా సాక్ష్యమిస్తుంది. ఈ విజయం కంప్యూటర్ సైన్స్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో డిగ్రీ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. భవిష్యత్తులో, మీర్జా సల్మాన్ బేగ్ ఐటి రంగంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, డేటా అనలిస్ట్ లేదా టెక్ స్టార్టప్ వ్యవస్థాపకుడు వంటి ముఖ్యమైన పాత్రను పోషించగలరు. యువత టెక్నాలజీ వైపు ఆకర్షితులవుతున్న వరంగల్ లాంటి నగరంలో సల్మాన్ విజయం స్థానిక విద్యార్థులను ఉన్నత చదువులు, అంతర్జాతీయ అవకాశాల వైపు ఆకర్షించేందుకు ఉత్ప్రేరకంగా ఉపయోగపడుతుంది. శాంతి నగర్‌కు చెందిన షేక్ తాజుద్దీన్ సదర్ మసీద్ అఫ్జాలియా, కార్పొరేటర్ ఫుర్కాన్, స్థానిక యువకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. అఫ్జాలియా మసీదులో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం జరిగింది, అక్కడ ప్రతి ఒక్కరూ మీర్జా సల్మాన్ బేగ్‌ను అభినందించారు మరియు అతని కృషిని అభినందించారు. కార్పొరేటర్ ఫరా?న్ మాట్లాడుతూ.. శాంతినగర్ సాధించిన ఈ ఘనత విద్యాశక్తిని చాటిచెప్పిందని, ఇలాంటి యువతను మరింతగా ప్రోత్సహిస్తామన్నారు. మీర్జా యాకూబ్ బేగ్ కూడా తన కుమారుడి విజయం పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, "ఇది సల్మాన్ విజయం మాత్రమే కాదు, మా కుటుంబం మరియు సమాజం యొక్క కృషికి ఫలం." మీర్జా సల్మాన్ బేగ్ విజయం స్థానిక స్థాయిలో విద్య యొక్క ప్రాముఖ్యతను మరింత హైలైట్ చేస్తుంది మరియు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు కష్టపడి పనిచేయడం మరియు సంకల్పం కలలను నిజం చేయగలరని చెబుతుంది. వరంగల్ యువత ఇప్పుడు ఆయన ఆదర్శంతో స్ఫూర్తి పొంది సాంకేతికత, ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తుంది.

# పెన్షన్ భిక్ష కాదు హక్కు

» ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదు
» రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 19**





పెన్షన్ బిక్ష కాదని, రాజ్యాంగం పెన్షనర్లకు ఇచ్చిన ప్రాథమిక హక్కు అని, ఈ విషయం ప్రభుత్వం గుర్తించాలని, వెంటనే పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) కాశిబుగ్గ యూనిట్ నేతలు అన్నారు. శుక్రవారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) కాశిబుగ్గ యూనిట్ సమావేశం యూనిట్ అధ్యక్షులు ఎం డి మదార్ సాహెబ్ అధ్యక్షతన వరంగల్ లోని కె వి ఎస్ ఫంక్షన్ హాల్ ,తిలక్ రోడ్ కాశీబుగ్గ లో జరిగింది. ఈ సమావేశంలో యూనిట్ కార్యదర్శి యాదగిరి ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పించగా.., ముఖ్య అతిథులుగా రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ జనరల్ వెలిశోజు రామ మనోహర్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి నర్సయ్య, రాష్ట్ర సలహాదారు ఇ నరసింహారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె సుధీర్ బాబు,వరంగల్ జిల్లా బాధ్యులు తుమ్మ వీరయ్య, జి సాంబయ్య, యన్ సదానందం, పెట్లోజు పరమేశ్వర్, కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, బయ్య స్వామి తదితరులు హాజరయ్యారు. మొదటగా పెన్షనర్ల పితామహుడు డి ఎస్ నకారా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులు వెలిశోజు రామ మనోహర్,జి వీరాస్వామి, ఇ నరసింహారెడ్డిలు మాట్లాడుతూ.. పెన్షన్ భిక్ష కాదు పెన్షనర్ హక్కు అని , ప్రభుత్వాలు ఇచ్చే దయా ధర్మం కాదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్లందరూ సకాలంలో పెన్షన్ పొందుతూ,ప్రశాంత జీవనం గడపడం వెనుక స్వర్గీయ ధరమ్ స్వరూప్ నకారా సాగించిన కృషి,చేసిన పోరాటం చిరస్మరణీయం అని పేర్కొన్నారు.

డి ఎస్ నకారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తూ ఆనాడు సుప్రీమ్ కోర్టు కు వెళ్లి , పెన్షనర్లకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కృషి చేసినందువలననే నేడు పెన్షనర్లు ప్రశాంత జీవనం గడుపుతున్నారని, కానీ నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను కాలరాచే ప్రయత్నం చేస్తున్నాయని, ఆ విధానాలు తిప్పికొట్టడానికి జరిగే ఉద్యమాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని, మన హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ డే సందర్భంగా ఎనిమిది మంది పెన్షనర్లను ఘనంగా సన్మానించగా, వారి కుటుంబ సభ్యులతో పాటు 150 మంది పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయుటలో బ్లూ చిప్ ఏరియా మేనేజర్ రఘుపతి, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ ఎం డి పాషా, శ్రీపాల్,లావణ్య తదితరులు కృషి చేశారు.

# విద్యకున్న శక్తి ఏ ఆయుదానికి లేదు

» రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ వివి లక్ష్మీ నారాయణ

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**



సమాజంలో విద్యకున్న శక్తి ఏ ఆయుదానికి లేదని రిటైర్డ్ ఐపిఎస్ ఆఫీసర్ వి.వి. లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ యువతి మండలి, ఎ.శ్యామలదేవి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం బర్కత్పురలోని యువతి మండలి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. యువతి మండలి అధ్యక్షురాలు పద్మజ మల్లిఖార్జున్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వి.వి. లక్ష్మీనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని కళాశాల మ్యాగ్జిన్ను ఆవిష్కరించారు. క్రీడా, సాంస్కృతిక, విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్, బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సరైన లక్ష్యాల్ని ఎంచుకుని శ్రమించి వాటిని చేరుకోవాలని సూచించారు. సమయం అన్నది చాలా ముఖ్యమని, సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా అనేది చాలా ప్రమాదకరమైందని, దీనిపట్ల నేటి యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియాకు కేటాయించే సమయాన్ని న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు మీ ముందు ఉంటుందని సూచించారు. ఫేస్బుక్లలో, ఇతర సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టవద్దని, ముఖ్యంగా బాలికలు తమ ఫోటోలను పెట్టి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. భవిష్యత్ అంతా యువతరానిదే అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, తెలంగాణ యువతి మండలి కార్యదర్శి నివేదిత కుమార్, ఉపాధ్యక్షురాలు ముక్తేవి భారతి, ప్రిన్సిపల్ ఐవిఎస్ హేమ మాలిని, లెక్చరర్స్, యువతి మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

శనివారం డిసెంబర్ 20 2025

# క్రీడలలో పాల్గొనే విద్యార్థులు విద్యాపరంగా మెరుగ్గా రాణిస్తారు

» క్రీడలు ఆరోగ్యకరమైన, చైతన్యవంతమైన సమాజానికి మూలస్తంభం
» క్రీడలను ప్రోత్సహించడంలో పాఠశాలలు భారీ పాత్ర పోషించాలి
» భారత బాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ విజేత, పద్మ భూషణ్ సైనా నెహ్వాల్





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**

క్రీడలు ఆరోగ్యకరమైన మరియు చైతన్యవంతమైన సమాజానికి మూలస్తంభం అని, అవి శరీరాన్ని మాత్రమే కాకుండా మెదడును కూడా అభివృద్ధి చేయడంలో, జీవిత నైపుణ్యాలను పెంపొందించడంలో, ఐక్యత మరియు నాయకత్వానికి వేదికలను అందించడంలో సహాయపడతాయని, క్రీడలలో పాల్గొనే విద్యార్థులు విద్యాపరంగా మెరుగ్గా రాణిస్తారని భారత బాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ విజేత, పద్మ భూషణ్ సైనా నెహ్వాల్ తెలిపారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్ లో జరిగిన డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీల ముగింపుఉత్సవాలలో సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి డా. అనిల్ కుమార్ డిఆర్ఎస్ఐఎస్ చైర్మన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్ లు అంజనీ కుమార్ అగర్వాల్, సంజయ్ అగర్వాల్, గర్వ అగర్వాల్, స్పోర్ట్స్ చీఫ్ కోచ్ డా. మురమళ్ళ భారత్ కుమార్, అడ్మిన్ హెడ్ వినోద రంజన్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, హెడ్ ఆఫ్ బోర్డింగ్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాంపస్ లో కొత్తగా ఏర్పాటు చేసిన బాడ్మింటన్ కోర్ట్ ఆమె ప్రారంభించి విద్యార్థులతో బాడ్మింటన్ ఆడారు. అనంతరం క్రీడా పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ట్రోఫీలు, కప్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా సైనా నెహ్వాల్ మాట్లాడుతూ.. పాఠశాల స్పోర్ట్స్ డే కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తారని, ఇది విద్యార్థులకు వారి ప్రతిభ, పోటీ స్ఫూర్తి మరియు ఐక్యతను ప్రదర్శించడానికి ఇచ్చే గొప్ప అవకాశం అని, ప్రతి విద్యార్థి, కోచ్ మరియు ముఖ్యంగా క్రీడా కెప్టెన్ యొక్క సహకారాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. విద్యతోపాటు క్రీడలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అని, అవి వ్యక్తిత్వాన్ని రూపొందించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, క్రమశిక్షణ మరియు జట్టుకృషి యొక్క విలువలను బోధించడం చేస్తాయన్నారు. పిల్లలలో క్రీడలు మరియు ఆటలను ప్రోత్సహించడంలో పాఠశాలలు భారీ పాత్ర పోషించాలని, పాఠశాలలు తమ రోజువారీ షెడ్యూల్లో క్రీడలను చేర్చి, క్రమం తప్పకుండా క్రీడా పోటీలు, టోర్నమెంట్‌లు నిర్వహించాలని సైనా నెహ్వాల్ కోరారు. డా. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. డిఆర్ఎస్ఐఎస్ యాజమాన్యం క్రీడల ప్రాముఖ్యత గుర్తించి క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించి క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్ వంటి ప్రతి క్రీడలలో విద్యార్థులకు పాల్గొనేలాచేసి దేశీయ, అంతర్జాతీయ పోటీలకు పంపడం అభినందనీయం అని అన్నారు. దయానంద్ అగర్వాల్ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయస్సులోనే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడానికి, వారి ప్రతిభను సూచించడానికి ఏ క్రీడా రంగంలోనైనా శిక్షణ పొందేలా డిఆర్ఎస్ఐఎస్ యాజమాన్యం అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించిందని, ప్రతి క్రీడ మనకు జట్టుకృషి, సమయ నిర్వహణ, నాయకత్వం, విజయం మరియు వైఫల్యాన్ని నిర్వహించడం వంటి విలువైన జీవిత పాఠాలను నేర్పుతుందని, చిన్న చిన్న నిరంతర ప్రయత్నాలే అద్భుతమైన విజయాలకు దారితీస్తాయని. ఈ ప్రక్రియకు కట్టుబడి ఉండి, మీ మార్గంలో స్థిరంగా కొనసాగాలని, అప్పుడు విజయం మీకు అనివార్యమైన బహుమతిగా లభిస్తుందని అన్నారు.

# దుస్సా జనార్దన్ కు మహిళ న్యాయవాదుల మద్దతు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 19**

వరంగల్ లీగల్ డిసెంబర్ 19:-రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దుస్సా జనార్దన్ ప్రచారం లో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లా ల మహిళల న్యాయవాదుల తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మహిళ న్యాయవాదులు నిత్యం వృత్తి లో ఎదురయ్యే సదుపాయలు, వసతుల తదితర సమస్యల పరిష్కారం కోసం పలు హామీలు తెలిపారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహిళ న్యాయవాదులను కోరారు. అనంతరం మహిళ న్యాయవాదులకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళ న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# కెయుసి ఇన్స్పెక్టర్ రవికుమార్ కు నగదు రివార్డ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 19**




కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఓ చోరీ కేసులోని నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ రవికుమార్ కు రివార్డ్ అందుకున్నారు. చోరీ అయిన బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకుగాను, కేయూసీ సెంట్రల్ జోన్ డీసీపీ కవిత చేతుల మీదుగా నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# మున్నూరు కాపు న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం







» ఆ దిశగా ఐక్యంగా నిలబడాలి

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 20**

త్వరలో జరగబోయే బార్ కౌన్సిల్ మెంబర్ గా పోటీ చేస్తున్న సీనియర్ న్యాయవాది సూరమ్ నర్సింహా స్వామి కి మనందరం ఐక్యంగా నిలబడి మద్దతు ప్రకటించాలని మున్నూరు కాపు న్యాయవాదులు ఆత్మీయ సమావేశంలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం బార్ కౌన్సిల్ ఎలక్షన్ సందర్భాన్ని పురస్కరించుకొని, హనుమకొండ జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు కమ్యూనిటీ న్యాయవాదులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి న్యాయవాది గుర్రాల వినోద్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ మెంబర్ ఎలక్షన్ కంటెస్టెంట్, సీనియర్ న్యాయవాది సూరమ్ నర్సింహా స్వామి మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ మెంబెర్ గా ఎలక్షన్ నందు పోటీ చేస్తున్నానని, నేను గతంలో బార్ సెక్రటరీ గా సేవ చేశానని, అడ్వకేట్ లకు స్థలాలు ఇప్పివడం లో ముందుండి.. తోటి అడ్వకేట్స్ కు సహాయ సహకారాలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎలక్షన్ లో నాకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని తోటి కమ్యూనిటీ న్యాయవాదులను కోరారు. మిగితా సభ్యులు మాట్లాడుతూ.. సంఘం యూనిటీ లేకుండా పోయిందని, కమిటీ ఏర్పాటు కాలేదు మనం యూనిటీ గా ఏర్పడి మన కమ్యూనిటీ సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని, అభివృద్ధి కి అందరూ సహకరించాలన్నారు. న్యాయవాదులు ఆనంద్ మోహన్, ఆనంద్ రావు,లలిత, పరమేశ్వర్ ,మహేష్ పటేల్,యుగేందర్, వేణుగోపాల్,సాంబ శివరాజు, రాజేష్ కులం అభివృద్ధి గురించి సభ్యులు మాట్లాడారు.

# మున్సిపల్ కార్మికులపై దాడులా? మంత్రి స్పందించకపోవడంపై ఆందోళన

**తెలుగు వెలుగు బాపట్ల,డిసెంబర్ 19 :**

నెల్లూరులో మునిసిపల్ కార్మికుల పై దాడులు జరుగుతున్న కనీసం మంత్రి నారాయణ దాడులను అరికట్టకపోగా కనీసం స్పందించకపోవటం అమానుషం అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం.వసంతరావులు అన్నారు. మునిసిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చీరాల మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలనీ కోరుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం గత 41 రోజులుగా ఆందోళన చేపడుతున్నప్పటికీ సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించకపోవడమే కాకుండా కార్మికులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల పై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మున్సిపల్ పనులను అవుట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగించడం తక్షణమే ఆపాలని సమ్మె కాలానికి జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఉద్యోగ భద్రత, హక్కులను కల్పించాలని కోరారు. మునిసిపల్ శాఖ మంత్రి తక్షణమే స్పందించి అధికారులతో, కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు గుంటగాని ఇమ్మానియెల్, వై. సింగయ్య, చీరాల మునిసిపల్ యూనియన్ నాయకులు గేరా క్రాంతి సాగర్, నాగరాజు, స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 19**




కెయూసి పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు ఐదు లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను వెల్లడిస్తూ ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం, రేచిని గ్రామం, ప్రస్తుతం హనుమకొండ పరిధిలో నివాసం వుంటున్న సబ్బాని రంజిత్ (24), తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడి పనిచేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలకు చేయడంతో తనకు వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం నిందితుడు 2020 సంవత్సరంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసిన జైలుకు తరలించారు. జైలు నుండి విడుదలైన నిందితుడు తమ కుటుంబంతో కల్సి గత మూడు సంవత్సరాలు కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ నివాసం వుంటున్నాడు. ఈ నెల 12వ తారీఖున నిందితుడు నివాసం వుంటున్న పరిసరాల్లో నివాసం వుంటున్న దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లుగా గుర్తించిన నిందితుడు. ఎవరికి అనుమానం రాకుండా నిందితుడు ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 40గ్రాముల బంగారు అభరణాలతో పాటు 40వేల రూపాయల నగదు, ఒక సెలఫోన్ చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు. తమ ఇంటిలో దొంగలు పడినట్లుగా గుర్తించిన బాధితులు తమ ఫిర్యాదులు మాత్రం ఇంటిలో 250 గ్రాముల బంగారు అభరణాలు చోరీ జరిగినట్లుగా ఫిర్యాదు ఇవ్వడంతో వేగంగా పోలీసులు క్రైమ్స్ అదనపు డిసపి బాలస్వామి అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. శుక్రవారం ఉదయం కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలసి కెయూ జంక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇదే ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా తాను చోరీ చేసిన బంగారు గాజులు గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంటిలో కేవలం నాలుగు బంగారు గాజులు, 40 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. దీనితో బాధితుల ఇంటిలో కేవలం 40 గ్రాముల బంగారు అభరణాలు మాత్రమే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధితుల ఇంటిలో మరో మారు తనీఖీ చేయగా చోరీ అయింది అనుకుంన్నా మిగితా బంగారు అభరణాలు బాధితుల ఇంటిలోనే లభ్యం కావడం జరిగింది. ఈ చోరీ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ ఇకపై ఎవరైన బాధితులు ఎవరైన చోరీ గురైన సొమ్ము ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని డిసిపి ప్రజలకు సూచించారు. నిందితుడుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్, కెయూసి ఇన్స్‌స్పెక్టర్లు రాఘవేందర్, రవికుమార్, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్ దేవేందర్, కెయూసి ఎస్.ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేకర్, వంశీ,విశ్వేశ్వర్,ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్ లను సెంట్రల్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేసారు.

# ఎపిఎన్జీవో నేత అకాల మరణం

**తెలుగు వెలుగు కాకినాడ,డిసెంబర్ 19**

చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామ సచివాలయంలో సంక్షేమ, విద్యా సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న డొంక విజయ్ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతను ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్నారు. విజయ్ అకాల మరణం పట్ల సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. విజయ్ కు భార్య ఒక కుమారుడు ఉన్నారు. వీరి సొంత ఊరు నిడదవోలు, నిడదవోలు రూరల్ లో 5 సంవత్సరముల కాలంగా విజయ్ తన విధులు పట్ల అంకితభావాన్ని, సేవ దృక్పథంను కనబరిచి ఎంతో మంది అభిమానం సంపాదించుకున్నారు. ఇటీవల 2025 జూలై ట్రాన్స్‌ఫర్స్‌లో నిడదవోలు మండలం నుండి చాగల్లు మండలం కలవలపల్లి గ్రామానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

# అయోధ్య గ్రామంలో భూములు కోల్పోయిన స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

» 21న అయోధ్య పురం గ్రామంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి
» షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 19**

కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామం ప్రజలు, రైతులు ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు షెడ్యూల్ కులాల హక్కుల నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ.. కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామంలో శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములకు శిస్తు కడుతూ.. దున్నుకొని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న అయోధ్య పురం గ్రామా రైతులకు రైతు కూలీలకు నిరుద్యోగులకు యువకులకు వెంటనేఇంటికి ఒక్క ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్థానిక నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కమ్మిటి డిమాండ్ చేస్తున్నది. ఈ సంధస్పబముగా జాతీయ ఉపాధ్యక్షులు చిన్నపెల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా అయోధ్య పురం గ్రామంలో లిశ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములను ఆ గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఆ భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుంటున్నా భూములను కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు 160 ఎకరాల భూములను రైల్వే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకోవడం జరిగినది. ఆ సమయంలో గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి భూములను తీసుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే ఉన్నతాధికారులు వెంటనే ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయపోరాటానికి మద్దతుగా ఈనెల 21న అయోధ్య పురం గ్రామంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయడానికి అన్ని దళిత ప్రజా ఉద్యమాలు రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు భాగస్వాములై ఆ గ్రామ ప్రజలకు, స్థానిక నిరుద్యోగులకు అండగా ఉద్యమాన్ని ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ అధ్యక్షులు గుర్రం యాదగిరి వరంగల్ జిల్లా సూరారపు నిరంజన్ మహబూబాబాద్ జిల్లా సోమారపు వీరస్వామి జనగామ జిల్లా భకి కొమురయ్య ములుగు జిల్లా కుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త గాదె రాములు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

శనివారం డిసెంబర్ 20 2025

# ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి

» జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్








**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**

ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల, పశుసంవర్ధక, పోలీస్, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి మాట్లాడుతూ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు, ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్(సిఏపి) వ్యవస్థ, అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టవలసిన రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డిసెంబర్ 22వ తేదీన అన్ని జిల్లాలలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల రక్షణ దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, పునరావస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో ఎఫ్‌సీసీఐ అంతర్జాతీయ కాన్ఫరెన్స్

– ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
– నెదర్లాండ్స్ ఎన్ఆర్ఐలకు తెలంగాణలో పెట్టుబడులు పిలుపు




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**

ఢిల్లీలోని ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో నెదర్లాండ్స్‌లో స్థాపితమైన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా (ఎఫ్ సిసిసిఐ) ఆధ్వర్యంలో రెండు రోజులు జరగనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భారత దయస్పోరా పాల్గొనగా, ఇండియా దయస్పోరా: డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా అనే అంశంపై జరిగిన సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వాణిజ్య, నూతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వికసిత్ భారత్ – 2047 రోడ్‌మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఈ దిశగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నెదర్లాండ్స్, భారత్ మధ్య బంధాలు విడదీయలేనివని అన్నారు. అ ప్రాంతంలో పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న ఎఫ్‌సీసీఐ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఎఫ్‌సీసీఐ ద్వారా దేశ అభివృద్ధికి, దేశ రుణాన్ని తగ్గించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు గర్వకారణమన్నారు దేశంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ సంస్థ పర్యావరణ హితమైన బిల్డింగ్ మెటీరియల్, రూఫ్ సొల్యూషన్స్, సోలార్ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, సోలార్ టైల్స్ కు యూఎస్ పేటెంట్ లభించటం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎఫ్‌సీసీఐ అధ్యక్షులు అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మెమెంటోతో సత్కరించారు. ఎఫ్‌సీసీఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఎఫ్‌సీసీఐ ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తవుతుండగా, ఈ ఏడాదితో భారత్, నెదర్లాండ్స్ స్నేహానికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. భారత సంతతి వారిగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని అన్నారు. పెట్టుబడుల పరంగా భారత్, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రధాన గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి విధానాలను వివరించారు. అలాగే పర్యావరణ హితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతమని ప్రశంసించారు. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సముద్రాల సాయి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ బిడ్డగా ఎఫ్‌సీసీఐలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, నెదర్లాండ్స్‌లో పారిశ్రామికవేత్తగా కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా ఎదుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారత్, నెదర్లాండ్స్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## కొంత సమాచారం. గత విలేకరుల సమావేశంలో తెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తెలంగాణలో మావోయిస్టుల ఉనికికి సంబంధించిన పరిస్థితిని స్పష్టంగా తెలియజేశారు.

ప్రస్తుతం తెలంగాణలో కేవలం 59 మంది మావోయిస్టులు మాత్రమే చురుకుగా ఉన్నారని ఆయన చెప్పారు. వీరిలో గణపతి, దేవజీ, మల్లా రాజిరెడ్డి, పాక హనుమంతు మరియు పసునూరి నరహరి ఉన్నారు.

మిగిలిన 10 మంది క్యాడర్లు తెలంగాణ రాష్ట్ర కమిటీలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చురుకుగా ఉన్నారు. బడే చొక్కారావు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ క్రింది విధంగా ఉన్నారు:

**గంకిడి సత్యనారాయణ రెడ్డి,**

కంకనాల రాజిరెడ్డి, ముప్పిడి సంబయ్య, గిరెడ్డి పవన్ ఆనంద్ రెడ్డి, జోడే రత్నబాయి అలియాస్ సుజాత, లోకేటి చందర్, శేఖర్ అలియాస్ మంతు, మేడ్ బై మనోజ్, కర్ర వెంకట రెడ్డి, సుమారు 40 మంది మావోయిస్టు క్యాడర్లు శుక్రవారం నాడు తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోనున్నారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వర్గాల సమాచారం ప్రకారం, వారిలో ముగ్గురు అగ్ర నాయకులు ఉన్నారు.

తెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఈ మధ్యాహ్నం విలేకరుల సమావేశం ద్వారా మీడియాను ఉద్దేశించి ప్రసంగించి, ఈ విషయమై పూర్తి సమాచారం అందిస్తారు.

## యూకేలో పీజీ చదువులకు ఉపకార వేతనాలు

**తెలుగు వెలుగు ఇంటర్నెట్ డెస్క్ డిసెంబర్ 19, 2025**



యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు బ్రిటిష్ కౌన్సిల్ శుభవార్త చెప్పింది. యూకే ప్రభుత్వం, గ్రేట్ బ్రిటన్ కాంపైన్ భాగస్వామ్యంతో 'గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2026-27' ప్రకటించింది. దేశం నుంచి 12 మందికి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ అందించనుంది.

## 'పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి'



**తెలుగు వెలుగు హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 19, 2025**

రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లకు వెంటనే కొత్త పీఆర్‌సీని ప్రకటించాలని రాష్ట్ర విశ్రాంత గెజిటెడ్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన రోజునే ప్రయోజనాలు కల్పించాలని కోరింది. గురువారం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఉద్యోగ ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, పెన్షనర్ల ఐకాస ఛైర్మన్ కె.లక్ష్మయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌నారాయణ, నర్సరాజులు మాట్లాడుతూ... ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

# రైల్వేకోచ్ ఫ్యాక్టరీ నిర్మాణములోరైతుల ,రైతు కూలీల కు న్యాయం చేయాలి.

– అయోధ్య పురం నిరుద్యోగుల పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు .



**హనుమకొండ డిసెంబర్ 19 తెలుగు వెలుగు.**

కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామం ప్రజలు, రైతులు నిరుద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా, హన్మకొండ జిల్లాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా, హన్మకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శిలు సంఘీ ఎలేందర్, రోంటాల దేవా తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామంలో మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న అయోధ్య పురం గ్రామా రైతులకు రైతు కూలీలకు నిరుద్యోగులకు యువకులకు వెంటనే ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పిస్తూ తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పష్టమైన ప్రకటన చేయాలని దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది అన్నారు. ముఖ్యంగా అయోధ్య పురం గ్రామంలో మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములను ఆ గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఆ భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుంటున్నా భూములను కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు 160 ఎకరాల భూములను రైల్వే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకోవడం జరిగినది ఆ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి భూములను తీసుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే ఉన్నతాధికారులు వెంటనే ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చెస్తు రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయపోరాటానికి మద్దతుగా ఈనెల 21న అయోధ్య పురం గ్రామంలో జరిగే రౌండ్ సమావేశాన్ని జయప్రదం చేయడానికి అన్ని దళిత ప్రజా ఉద్యమాలు రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు భాగస్వాములై ఆ గ్రామ ప్రజలకు అండగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్కేపీ సిహెచ్పి ని సందర్శించిన సిహెచ్పిఎస్ జిఎం రామ్మూర్తి

**మందమర్రి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**




ఏరియాలోని ఆర్కేపీ సిహెచ్పి ని శుక్రవారం సిహెచ్పిఎస్ జిఎం రామ్మూర్తి, సిహెచ్పిఎస్ డీజీఎం కరీముల్లా, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం బాలాజీ భగవతి జా తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిహెచ్పి ప్లాంట్ మొత్తాన్ని తనిఖీ చేసి, గతంలో వారు చేసిన సూచనలను పరిశీలించి, సిహెచ్పి ని ప్రమాదరహితంగా, పర్యావరణానికి ఆహ్లాదంగా ఉంచడంతో పాటు రికార్డులను చక్కగా మెయింటైన్ చేస్తున్నందుకు సిహెచ్పి ఇంచార్జ్ చంద్రమౌళి ని అభినందించారు. ఈ సందర్భంగా సిహెచ్పిఎస్ జిఎం రామ్మూర్తి మాట్లాడుతూ, క్రమశిక్షణతో, సాంకేతికంగా పనిచేయడంలో ఆర్కెపి సిహెచ్పీ కార్మికులు ముందున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హరి రామకృష్ణ, నాయకులు సిరాజుద్దీన్, సూపర్వైజర్లు కల్లెపల్లి శ్రీనివాస్, మురళీకృష్ణ, జే శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది నరేంద్ర, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# నేడు ఏరియా స్థాయి వెల్ బేబీ షో

**మందమర్రి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**



సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏరియా స్థాయి వెల్ బేబీ షో ను ఏరియాలోని కేకే-డిస్పెన్సరీ లో నిర్వహిస్తున్నట్లు ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఏరియాలోని సింగరేణి కార్మికుల పిల్లలు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు ఏరియా స్థాయి వెల్ బేబీ షో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదల్చిన పిల్లలు శనివారం ఉదయం 10 గంటల లోపు పేర్లను కేకే- డిస్పెన్సరీ లో నమోదు చేసుకోవాలని, నమోదు కోసం వయసు ధ్రువీకరణ, వాక్సీన్ కార్డు చూపించాలని, శనివారం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

# చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**
చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చెన్నూరు మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, భవనం మరింత విస్తరించేందుకు అదనంగా మరో 20 లక్షల రూపాయలను మంజూరు చేసి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కమ్యూనిటీ భవనాన్ని దళిత సంఘాలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్దేశిత నిబంధనలతో భవన నిర్వహణ కొరకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో భీమారం మండలంలో 25 లక్షల రూపాయలతో నేతకాని భవనం, జైపూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో జగ్జీవన్ రామ్ భవనం, చెన్నూరు మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో ముదిరాజ్ భవనం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా భవనాలకు అదనపు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు భూమి కలిగి ఉన్నట్లయితే ప్రభుత్వం తరపున భవన నిర్మాణానికి చేయూత ఇస్తామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వచ్చే విడతలో 70,80 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు, పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని, మే నెల వరకు ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు, ఆసుపత్రిలో తగినంత సిబ్బంది నియామకానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం 9 కోట్ల 55 లక్షల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన సమీకృత కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. ప్రజలందరికీ ఒకే చోట కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచేందుకు సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మాంసం ఉత్పత్తులకు సంబంధించి మార్కెట్లో నెలకొన్న సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మాత శిశు ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి కిడ్నీ బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూరు మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 40 కోట్ల రూపాయలు, మందమర్రి మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలతో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ భవనాన్ని ప్రజలు బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చని, ఈ భవనంలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు ద్వారా వీధి వ్యాపారులకు ఒక ఫ్లాట్ ఫాం ఏర్పాటుచేసి ఒకే చోట ప్రజలందరికీ కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, సమీకృత మార్కెట్ లో సామూహిక సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా పైప్ లైన్లు, 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేయడం జరిగిందని, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధితో పాటు ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యాధికారులు, సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం చెన్నూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో సమీక్షించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, చెన్నూరు తహశీల్దార్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూకేలో పీజీ చదువులకు ఉపకార వేతనాలు

**తెలుగు వెలుగు, ఇంటర్నెట్ డెస్క్, డిసెంబర్ 19, 2025.**
యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు బ్రిటిష్ కౌన్సిల్ శుభవార్త చెప్పింది. యూకే ప్రభుత్వం, గ్రేట్ బ్రిటన్ కాంపైన్ భాగస్వామ్యంతో 'గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2026-27' ప్రకటించింది. దేశం నుంచి 12 మందికి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ అందించనుంది.

## చౌకగానో.. ఉచితంగానో హెచ్‌పీవీ వ్యాక్సిన్

- క్యాన్సర్ రోగుల్లో మనది మూడో స్థానం
- పార్లమెంటులో వెల్లడించిన జితేంద్ర సింగ్

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 19, 2025.**



గర్భాశయ ముఖద్వార సంబంధ క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఎక్కువమందికి ఉచితంగానో, చౌకధరలోనో అందించడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి కార్యాలయ సహాయమంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రపంచంలో క్యాన్సర్ బాధితుల సంఖ్య పరంగా చైనా, అమెరికా తర్వాత మన దేశం మూడోస్థానంలో ఉందని, 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 20 లక్షలకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. గురువారం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ప్రపంచంలో ఇప్పుడు ఏటా 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, వీరిలో 15 లక్షల మంది భారతీయులేనని తెలిపారు. ఒకప్పుడు జీవిత చరమాంకంలో వచ్చే క్యాన్సర్ వంటివి ఇప్పుడు చిన్నవయసులోనే సోకుతున్నాయని, హృద్రోగాలదీ ఇదే పరిస్థితి అని చెప్పారు.

## 5, 6 క్లాసులకు 'మోడల్' ఎంట్రెన్స్!

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 19,2025**
- వచ్చే ఏడాదే 5వ తరగతి స్టార్ట్ చేసేలా ప్లాన్
- సర్కారు ఇప్పటికే ప్రపోజల్స్ పంపిన అధికారులు
- జనవరిలో నోటిఫికేషన్ ఇచ్చేలా కసరత్తు



రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ల విధానంలో మార్పులు చేసేందుకు విద్యా శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ స్కూళ్లలో ఆరో తరగతి నుంచే ప్రవేశాలు ఉండగా.. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి ఐదో తరగతికే స్టార్ట్ చేయాలని నిర్ణయిం చారు. ఈ మేరకు ప్రభుత్వానికి అధికారులు ఇప్ప టికేప్రపోజల్స్ పంపించారు. సర్కారు నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే 5, 6 తరగతుల్లో అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష పెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లున్నాయి. వీటిలో ఆరు నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన అందుబా టులో ఉంది. అయితే గురుకులాల్లో ఐదో తరగతి నుంచే క్లాసులు ప్రారంభం అవుతుండటంతో, ఇదే విధానాన్ని మోడల్ స్కూళ్లలోనూ పెట్టాలని అధికారులు భావించారు. దీనికి పర్మిషన్ కోసం సర్కారుకు ప్రతిపాదనలు పంపించారు. ఒకవేళ ప్రభుత్వం ఈ ప్రపోజల్ కు ఓకే చెబితే.. 5, 6 క్లాసులకు ఒకేసమయంలో ఎంట్రెన్స్ నిర్వహిస్తారు. పర్మిషన్ రావడం లేట్ అయితే మాత్రం.. ఎప్పటి లాగే 6వ తరగతి అడ్మిషన్ల కోసమే నోటిఫికేషన్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. దీనికి అనుగుణం గా జనవరిలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఆఫీసర్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి గ్రామపంచాయతీలే పునాది

- గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలి
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**
గ్రామ పంచాయతీలే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రజలకు ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్ లకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సూచించారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో గెలుపొందిన సర్పంచులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాసీపేట మండలానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపాలనకు పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి సాధించాల్సిన బాధ్యత సర్పంచులదేనని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. పార్టీ, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బన్న లక్ష్మణ్ దాస్, రాపర్తి శ్రీనివాస్, విక్రమ్ రావ్, ఉత్తురి సత్తయ్య, నస్పూరి నర్సింగం, రౌతు సత్తయ్య, దారవేణి రాజయ్య, రోషవేని బాపు, గోలేటి స్వామి, రమేష్, బుక్య రాంచందర్, పుర కుమారస్వామి, బుక్య రవి, దుస్స చందు, శిలార్ ఖాన్, భీమ్ నాయక్, ఆత్రం జంగు, సర్పంచులు బాదావత్ నీల, చాకటి సుగుణ, దుస్స విజయ, భూక్య స్వప్న, భూక్య చైతన్య, బానోతు రాణి, నవనందుల పుష్పలత, మాడవి వెంకటేష్, పంద్రం శంకర్, ఆడే దివ్య, ఉపసర్పంచ్ లు రమేష్, సూరం కిషన్, ఆల్క రాజు, మెంద్రపు రాజయ్య, శారద, మల్లెతుల సందీప్, మద్దెవేని వేణు, పానుగంటి అశోక్, నగేష్, నామసాని రాజు, మారం లచ్చన్న, బలరాం, స్వామి, షారుక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడిఎస్యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**
విప్లవాల జిల్లా అయినా వరంగల్ జిల్లా కేంద్రంలో జనవరి 5, 6, 7న నిర్వహించు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) 23వ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించకుండా, విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020న్ని తీసుకొచ్చి, విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు. సామాజికంగా వెనకబడ్డ కులాల విద్య, అభివృద్ధి కోసం ప్రబోధించిన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే విధానాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పాఠ్యపుస్తకాలలో అశాస్త్రీయ బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని చేర్చి, విద్యార్థుల మెదళ్లను కలుషితం చేస్తుందని విమర్శించారు. దేశ జిడిపిలో విద్యకు కనీసం 6 శాతం కేటాయించాలని కోరుతున్నప్పటికీ అతి తక్కువ నిధులు కేటాయిస్తున్నారని, నిరుద్యోగం, ఆకలి, అసమానతలు లాంటి మౌలిక సమస్యలు పరిష్కరించకుండా, మత రాజకీయాలతో ప్రజలను విభజించి పాలిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి, నేడు నోటిఫికేషన్ ఇవ్వకుండా, నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో ఫీజులను కట్టడి చేసేందుకు గాను ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి, దాన్ని దాట వేసే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించలేదని, రాష్ట్రంలో ఉన్న విద్య క్రమంగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళు తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజుకు ఒక గురుకుల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, కే కార్తీక్, జిల్లా నాయకులు అంజి పటేల్, రామ్ చరణ్, ధనుష్, అంజన్న, చిట్టి లు పాల్గొన్నారు.

# టెట్ వాయిదా వేయాలి

- ఎం ఎల్ సీ, మల్క కొమరయ్య



**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 19,2025**
రాష్ట్రంలో జనవరి 3 నుంచి 20 నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను వాయిదా వేయాలని టీచర్స్ ఎం ఎల్ సీ మల్క కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాకు, పాఠశాల విద్యాశాఖ ఇంచార్జ్ డైరెక్టర్ శ్రీదేవసేనకు ఆయన లేఖ రాశారు. గత ఇరవై రోజులుగా రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులుగా బాధ్యతను నిర్వర్తించారని,దాని వల్ల టెట్ పరీక్షకు సన్నద్ధమవ్వడానికి తగిన సమయం వారికి లభించలేదని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు సిద్ధమవ్వడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని, అందుకే జనవరి నెలలో జరగనున్న ఈ పరీక్షను వాయిదా వేయాలని కోరారు.

# గ్రామాలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ -బీఆర్ఎస్‌కు గట్టి హెచ్చరిక

– హుజురాబాద్‌లో బీజేపీ సర్పంచుల ఘన విజయం – ఘనంగా సన్మానం





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 19**
హుజురాబాద్ నియోజకవర్గంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ సర్పంచులను శుక్రవారం రోజున జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి క ృషా?రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ %--% కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివ ృద్ధి జరుగుతుందన్న విశ్వాసం ప్రజల్లో బలంగా నెలకొనడంతోనే మొదటి, రెండో, మూడో విడత ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని స్పష్టం చేశారు. గ్రామాల భవిష్యత్తు బీజేపీ చేతుల్లోనే సురక్షితమని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు.
2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పల్లెల అభివ ృద్ధికి కట్టుబడి పనిచేస్తూ గ్రామీణాభివ ృద్ధికి అనేక పథకాలను అమలు చేసిందని, గత పది సంవత్సరాల్లోనే గ్రామాల ముఖచిత్రం పూర్తిగా మారిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అభివ ృద్ధి కార్యక్రమాలే బీజేపీ విజయానికి పునాది అని పేర్కొన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివ ృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందని, ఆ పాలనలోనే అనేక మంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన దయనీయ పరిస్థితులు వచ్చాయని తీవ్రంగా విమర్శించారు.
అలాగే గ్రామాలను ఆదుకుంటామని, పంచాయతీలను బలోపేతం చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లయినా గ్రామాల కోసం చేసిందేమీ లేదని, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. గ్రామాభివ ృద్ధి, పంచాయతీ వ్యవస్థను చక్కదిద్దే ఆలోచన కాంగ్రెస్‌కు లేదని మండిపడ్డారు.
గ్రామాల అభివ ృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఆ దిశగా బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాలను మరింత అభివ ృద్ధి చేయాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతరం క ృషి చేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ సర్పంచులు రాగం శ్రీనివాస్, వలిగే కళ్యాణి, ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ముషం సంగీత, మంతెన సుమలత, ఉప సర్పంచులు దొంతర వీణ రమేష్ యాదవ్, లింగమూర్తి, చెట్ల అనిత, పూరీల కుమార్తో పాటు బీజేపీ వార్డు సభ్యులు, నాయకులు పుప్పాల రఘు, చిన్న మాధవి నరసింహారాజు, ఆకుల రాజేందర్, వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, బచ్చు శివన్న, కైలాస కోటి గణేష్, సిరియాల విజయ్, గాండ్ల శ్రీనివాస్, పుల్లూరు ఈశ్వర్, కొల్లూరి రాకేష్, కనబోయిన సమ్మయ్య, ఐలయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి. అనంతుల రమేష్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 19**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కిసాన్ నగర్ రోడ్ నెంబర్ 5 డి లో పలు విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో మారి ప్రమాదకరంగా ఉన్నాయని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నేత అనంతుల రమేష్ కరీంనగర్ నగర ఏడీఈకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కిసాన్ నగర్ లో రోడ్ల నిర్మాణం వల్ల విద్యుత్ స్తంభాలు కిందికి వంగిపోయాయని తీగలు ప్రమాదకర స్థితిలో వేలాడుతున్నాయని అనంతుల రమేష్ వివరించారు. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రజలు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను గమనించలేకపో తున్నారని ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. చేతులకు అందే స్థితిలో విద్యుత్తి గల ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో మారాయని రోడ్డుపై పడే అవకాశం ఉందని వాటి స్థానంలో 10 వరకు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను అధికారులు స్పందించి వెంటనే సరి చేయాలని తెలిపారు. దీంతో ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ స్పందించి విద్యుత్ స్తంభాలకు సంబంధించిన ఎస్టిమేషన్ తయారుచేసి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే విద్యుత్ తీగలను సరిచేస్తామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు ఏ డిఈ శ్రీనివాస్ గౌడ్ కు అనంతల రమేష్ క ృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటి నుండే యూరియా కొనుగోలు

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 19**



మంథని: ఇంటి నిండా యూరియా కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని మంథని ఏడీఏ అంజన్ మిశ్రా పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఫర్టిలైజర్ యాప్ ప్రభుత్వం రూపొందించడం జరిగిందని పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపెల్లి జిల్లా ఎంపికైందని ఆమె పేర్కొన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం ఏడిఏ అంజని మిశ్రా, ఏవో నవ్య ఫర్టిలైజర్ యాప్ లో యూరియా కొనుగోలు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ప్లే స్టోర్ నుండి యాప్ డౌన్లోడ్ చేసుకొని సమీపంలో ఉన్న రిటైల్ షాపు, ప్యాక్స్ నుండి నేరుగా బుక్ చేసుకునే అవకాశం ఉందని వారు వివరించారు. దశలవారీగా యూరియా కొనుగోలు చేసుకునే సౌలభ్యం ఉంటుందని వారు తెలిపారు.

# మనసున్న మహారాజు వీరన్న గారి krishna రెడ్డి కె మాసాయిపేట సర్పంచ్ పదవిని అప్పచెప్పిన

– మాసాయిపేట మండల కేంద్ర ఓటర్లు అందరికీ అందుబాటులో ఉంటూ
– సదా మీ సేవలో గ్రామాన్ని అభివ ృద్ధి చేసే విధంగానే అందరి సహకారంతో పరిపాలన సాగిస్తానని తెలిపిన
– మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి క ృషా?రెడ్డి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 19**
మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన వీరన్న గారి క ృషా?రెడ్డి ఘన విజయం తో ఆయన తెలుగు వెలుగు ప్రతినిధులతో మాట్లాడుతూ నా విజయం మాసాయిపేట గ్రామ ప్రజల విజయ మేనని నన్ను గెలిపించిన మాసాయిపేట గ్రామ ఓటర్ల అందరికీ క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాను తెలిపారు తాను గతంలో ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడి తే కూడా ఆయనను గ్రామ ప్రజల అభినందనలతో గెలిచారని మాసాయిపేట గ్రామాన్ని అభివ ృద్ధి చెందాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లలో వారికి రావడంతోనే సర్పంచ్ అభ్యర్థిగా నిలబడితే తనను మాసాయిపేట గ్రామ గ్రామ ఓటర్లు తనపై అభిమానంతో ఓటు వేసి గెలిపించి తే వారి అభిమానాన్ని ఏనాడు కూడా అవమానించకుండా సర్పంచ్ పదవికి విలువ ఇచ్చుకుంటూ గ్రామ అభివ ృద్ధి కోసం తాను క్షయ శక్తులుగా క ృషి చేస్తారని తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం తాను సర్పంచ్ గా తాను ఎంతో గ్రామ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తారని తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన చేస్తున్నటువంటి అభివ ృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి ఆరోపణలు ప్రతిపక్ష నాయకులు చేయడం మానుకోవాలని గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలనలో కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులను పెట్టినటువంటి సందరాలు ఉన్నాయని ప్రస్తుత పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులకు ఎటువంటి ఇబ్బందులను గురి చేయకుండా సజావుగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన తెలియజేశారు మాసాయిపేట గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన ద ృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి ఎటువంటి సమస్యనైనా తాను తీర్చే విధంగానే ఉంటానని తెలియజేశారు మాసాయిపేట గ్రామ ప్రజలు తనపై అభిమానం ఉండాలని తెలియజేశారు

# ఇంజనీర్ కోల అన్నారెడ్డి - లావణ్య, దంపతుల వివాహ వార్షికోత్సవ సందంమున అన్నప్రసాద వితరణ .




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 19**
కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి - లావణ్య, వివాహ వార్షికోత్సవ సందరరేగా వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అవసరార్థులకు అన్నదానం చేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ముక్క శరత్ క ృష?, మ్యాడం శివకాంత్, బట్టు వినోద్, పెద్ది విద్యాసాగర్, చిదుర సురేష్, బొడ్ల రవీందర్, పాల్గొన్నారు, బొడ్ల krishna, పవన్ కుమార్, నాగమల్ల వేణుమాధవ్, రఘు, రేగురి రవీందర్, కొండ రాంబాబు, ఎలగందుల మునీందర్, పుల్లూరి సంతోష్, నూక మహేష్, గణేష్ కుమార్, సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్, వెంకట్, తోడుకునూరి శ్రీనివాస్, నార్ల సాయి krishna, ఎల్గూరి ప్రసాద్, అశోక్ కుమార్, సత్యనారాయణ, బండ రమణారెడ్డి, రాచకొండ సంతోష్, మల్యాల అంజయ్య, యెల్లంకి అనిల్ కుమార్, తదితరులు అధిక సంఖ్యలో అభినందనలు తెలిపారు.

# బూడిద దందా ద్వారా అక్రమ సంపాదన

– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 19:** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బూడిద దందా ద్వారా రోజుకు 40 లక్షల రూపాయల అక్రమ సంపాదన కూడగడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే పైకి హరిచంద్రుడిలా మాటలు చెబుతూ చేసేటివి మాత్రం అంతా దొంగ దందాలే అని అన్నారు. కుందనపల్లి గ్రామంలో రైతులను, మత్స్యకారుల పొట్టను కొడుతూ చెరువులో బూడిదను నింపి ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా నెలకు 10 కోట్ల రూపాయల అక్రమ సంపాదనను అర్జిస్తున్నారని ఆరోపించారు. ఈ దందాలో కొందరు ఎన్టీపీసీ అధికారులు కూడా సహకరిస్తూ వస్తున్నారని సమాచారం ఉందని తెలిపారు. ఎన్టీపీసీ యాజమాన్యం కుందనపల్లి గ్రామ మత్స్య కారులకు, బూడిద చెరువు కారణంగా పోతున్న రైతులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రమ దందాలతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉమ్మడి కరినగర్ జిల్లాలోనే అతిపెద్ద అవినీతి పరుడిగా ఎదిగారని ఆరోపించారు.
అలాగే రామగుండంలో పెరుగుతున్న పొల్యూషన్ కారణంగా 6 నెలల కాలంలో దాదాపు 60 మంది వరకు హార్ట్ ఎటాక్, కిడ్నీ వ్యాధితో, శ్వాసకోస వ్యాధులతో మరణించడం జరిగిందన్నారు. కానీ మన ఎమ్మెల్యే ఇదేదీ పట్టనట్లుగా కమిషన్ల కోసం పవర్ ప్లాంట్ తెచ్చే ప్రయత్నం చేస్తూ ఈ ప్రాంతంలో మరింత కాలుష్యాన్ని పెంచి ప్రజలను అనారోగ్యాలతో చంపాలని చూస్తున్నారని ఆరోపణ చేశారు. సింగరేణి దుమ్ము, ధూళిని అదుపుచేయడానికి సెంక్లర్లు, ట్యాంకర్లు కొనడానికి మాత్రం డబ్బులు లేవుకాని, ఫుట్ బాల్ ప్లేయర్ జెస్సీ తో ముఖ్యమంత్రి మనువడు, మక్కాన్ సింగ్ కొడుకు ఆదుకోవడానికి మాత్రం 10 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని హరీష్ రెడ్డి మండిపడ్డారు. ప్రజా సంక్షేమం మరిచి బూడిద సొమ్మును ఎమ్మెల్యే, ఆయన అనుచరులు పందికొక్కుల్లగా మేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రవి నాయక్, మాజీ కౌన్సిలర్ క ృష?స్వామి, కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్ మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీక ృష?, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ సురేష్, పోయిల రవి, మెరుగు చంద్రమౌళి, మేకల రామస్వామి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, బోట్ల పోషం, శ్రీహరి, నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్, గొర్రె నర్సింగ్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, మోబిన్, అనిల్, కడర్ల శ్రీధర్, బండి రాజు, షరీఫ్, అంజయ్య, చందపాషా, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బార్ అసోసియేషన్‌ను సందర్శించిన హైకోర్టు సీనియర్ కౌన్సిల్ పొన్నం అశోక్ గౌడ్



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్‌ను శుక్రవారం హైకోర్టు సీనియర్ కౌన్సిల్ పొన్నం అశోక్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులతో సమావేశమై, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రాధాన్యత, న్యాయవాదుల హక్కులు, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని, బార్ కౌన్సిల్ ద్వారా మరింత బలమైన వేదికను నిర్మించాల్సిన అవసరం ఉందని భరోసా ఇచ్చారు. న్యాయ వ్యవస్థ బలోపేతానికి న్యాయవాదుల పాత్ర కీలకమని, వృత్తి గౌరవాన్ని కాపాడే విధంగా బార్ కౌన్సిల్ పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ ఎస్. దినేష్ ముదిరాజ్, న్యాయవాదులు ఎన్.దినేష్ గౌడ్, ఆర్.శ్రీనివాస్ గౌడ్, అరుణ్ గౌడ్, రమేష్ రాజ్, మాధవి, సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నరేష్ గురు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 19**
నగేష్ గురు స్వామి ఆధ్వర్యంలో 25 కన్నె స్వాములతో 26 పడిపూజలు ఒకేసారి ఒకే వేదికపై కరీనగరములో కని విని ఎరుగనీ రీతిలో పడిపూజలు. సమస్త అయ్యప్ప స్వాములు అందరికి ఆహ్వానిస్తు, కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డ్ లో నగేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 25 వ సారి శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ సందరానంగా శ్రీ అయ్యప్ప స్వామి కీ ప్రీతిపాత్రమైన పడి పూజ / కన్నెస్వామి ఈ రెండు జత చేసి 25 మంది కన్నె స్వాములచే, 1 ప్రధాన పడి 26 పడులు ఒకే వేదిక పై ఒకే సారి పడి పూజ కార్యక్రమం వేద



బ్రాహ్మోన్నోతములచే అత్యంత వైభవం గా మొట్టమొదటి సారి కరీనగరమ్ గురుస్వాముల ఆశీర్వాచనాలతో న తేదీ 21/12/2025 ఆదివారం సాయంత్రం గం 6:30 ని లకు నిర్వహించబోతు, పూజ అనంతరం అల్పాహారం కార్యక్రమంని శ్రీ అయ్యప్ప దీక్ష పరులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.పి.ల్.రాజు గురు స్వామి అని అన్నారు

# అరె గూడెం సర్పంచ్ గా నిలిచిన అభ్యర్థి

» చైతన్య హనుమంత్ రెడ్డి
» వార్డు సభ్యులగెలుపుకు సహకరించిన
» ఓటరులు నాయకులపై దాడులు చేసిన
» ఓడిపోయిన ప్రతిపక్ష సర్పంచ్ అభ్యర్థి నాయకులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసం
» పోలీస్ స్టేషన్లో వారిపై కేసులు పెట్టిన సరియైన స్పందన లేదంటే
» అధికార పార్టీ నాయకుల అండ దండలే కారణం
» అరె గూడెం గ్రామం పంచాయతీ గా గెలిచిన సర్పంచ్
» చైతన్య హనుమంత్ రెడ్డి ఆరోపణ



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిడిసెంబర్ 19**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్రం పరిపాలిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు సంవత్సరాల అనంతరం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మూడవ వింతగా సర్పంచ్ ఎన్నికలు జరిగినటువంటి సందరరేలో బి.ఆర్.ఎస్ పార్టీకి సంబంధించిన వేన్నవరం చైతన్య హనుమంత రెడ్డి గెలుపొందడంతో వారి గెలుపును జీరి?ంచుకోవాలని ప్రతిపక్ష సర్పంచ్ అభ్యర్థినాయకులు తమపై దాడులకు పాల్పడుతున్నారని వారు తెలియజేశారు ఈ సందరరేగా వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తమపై దాడులు చేయడం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గమనించి వారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను ఎటువంటి దారులను చేయవద్దు అని తెలియజేస్తున్నానని గెలుపు ఓటములు సహజమని ఓటమి పాలైతే గెలిచిన అభ్యర్థులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని పత్రిక ముఖంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నిస్తున్నామని వారు తెలియజేశారు తమ గెలుపును జీరి?ంచుకోలేకనే తమపై మా తరఫున నిలబడి గెలిచినవార్డు సభ్యులపై దాడులు నిర్వహించడం సరైన రాజకీయం కాదని ఆరెగూడెం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులపై దాడులు చేస్తే వారు ప్రాణ భయంతో గ్రామంలోని లేకుండా వెళ్లిపోయారని తాను తన గ్రామంలో తన సొంత ఇల్లు సరిగా లేకపోవడంతో వెల్దుర్తి లోని అద్దెకు ఉంటున్న భవనం ముందట ఓడిపోయిన ప్రత్యర్థి అభ్యర్థుల నాయకులు కార్యకర్తలు మద్యం సేవించి వచ్చి తమ కోసం ఇంటి నుండి ఎప్పుడు బయటకు వస్తాడు అప్పుడు తమ సంగతి చూస్తామని వేచి ఉండడం తాను గమనించి స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసిన కూడా పోలీసు శాఖ సిబ్బంది ఎటువంటి స్పందన లేకపోవడం పరిపాలనలో ఉన్న ప్రభుత్వానికేనే వాకత్తుపలికే విధంగా వారి సమాధానాలు మాకు అర్థం అయ్యాయని ఆరెగూడెం గ్రామపంచాయతీ ఒకటవ వార్డు నుండి గెలిచిన చాకలి సత్తయ్య ఆయన ప్రత్యార్థుల దాడుల కు భయభ్రాంతుముగా చెంది తాను తమ బంధువుల ఊరిలో ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి ఏర్పడిందని తమ గెలుపుకు సహకరించిన అందరి వారిపై తమ ఇండ్లకు వెళ్లి మరి పలు రకాల పదజాలాలతో వారిపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడంవ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆరెగూడెం గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివ ృద్ధి చేయాలని ఉద్దేశంతోనే సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉండి తన మంచితనంతోనే గ్రామ ప్రజలు తమకు ఓటు వేసి గెలిపించుకున్న ప్రథమ పౌరుడి కె కాకుండా తనకు సహకరించిన వారిపై దాడులు చేయడం తో తాను ఎంతో అవమానానికి గురి అయ్యామని తెలియజేశారు తమపై దాడులను చేస్తున్న వారిపై పోలీసు శాఖ వెంటనే స్పందించి తగు న్యాయం మాకు చేయాలని గ్రామ ప్రథమ పౌరుడైనటువంటి సర్పంచి కె న్యాయం చేయకపోతే సామాన్య ప్రజలకు ఎలాంటిన్యాయం ఎలా చేస్తారు ఇప్పటికైనా పోలీస్ శాఖ స్పందించి ఆరెగూడెం గ్రామంలో గెలిచిన నాయకులపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్పందించి దాడులు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని వారు తెలియజేశారు

## సిపిఆర్ తో పునర్జన్మ

**– సిరిసిల్ల మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమాం**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** కార్డియాటిక్ అరెస్ట్ సమయంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తి ఈ మధ్యకాలంలో హార్ట్ ఎటాక్ తో చాలామంది చనిపోతున్నారని ఆ సమయంలో ఆ వ్యక్తికి సిపిఆర్ చేస్తే పునర్జన్మని ఇచ్చిన వారిమవుతామని సిరిసిల్ల మెడికల్ కాలేజ్ జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కాలేజ్, జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సిపిఆర్ పై రాజన్న ఆలయంలో పనిచేసే ఉద్యోగులతో పాటు ఎస్పీఎఫ్ హెూమ్ గార్డ్ సిబ్బందికి భీమేశ్వర సదన్ లోని పార్కింగ్ ప్లేస్ లో వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ గురైన సమయంలో మనిషి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాడని, ఆ సమయంలో వెంటనే సిపిఆర్ చేసినట్లయితే ఆ మనిషి బ్రతికే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిరిసిల్ల మెడికల్ కాలేజ్ అనస్తేషియా హెచ్ఓడి డాక్టర్ నాగార్జున చక్రవర్తి, దివ్య, రాకేష్ తోపాటు ఆలయ, ఎస్పీఎఫ్, హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు వివిధ ఆటలు పోటీలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 19:**



సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జి.యం కాలనీ గ్రౌండ్ లో మహిళలకు వివిధ ఆటలు పోటీలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఆర్జి 1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సేవా సమితి సెక్రటరి బీనసింగ్ హాజరయి పచ్చా జెండా ఉపి ఇట్టి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందరముగా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి మాట్లడుతూ మహిళలకు, యువతులకు రన్నింగ్ రేస్, బాంబ్ ఇన్ ది సిటి, బెలూన్ ఊదడం, పిరమిడ్, బాల్ త్రో, లెమన్ స్పూన్ రన్ తదితర ఆటలు నిర్వహించారు. ఆటలలో గెలుపోటములు ముఖ్యముకాదని అందరిని ప్రోత్సాహించడం కోసం ఈ ఆటల పోటీలు పెట్టమని తెలిపారు. ఇట్టి పోటిలలో పాల్గోని విజేతలయిన వారికి ఈ నెల 23న సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బహుమతులను అందజేయబడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ హనుమంతరావు, సేవా సమితి జాయింట్ సెక్రటరి రజిత, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కొ అర్డినేటర్ సమాల సత్యనారాయణ సేవా సమితి కొ ఆర్డినేటర్ మేడి తిరుపతి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో నేడు మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన షెడ్యూల్.




**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పర్యటించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొంటారు.ఉదయం 10:00 లకు హైదరాబాద్ నివాసం నుంచి బయలుదేరుతారు. 11:00 సంగారెడ్డి జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కొత్తగా గెలిచిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి మధ్యాహ్నం 2:00 లకు జోగిపేట (ఆందోల్) లక్ష్మీ నర్సింహా గార్డెన్‌లో నూతనంగా గెలిచిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయనున్నారు.

## బీజేపీ అభ్యర్థి గరిగంటి శ్రీధర్ గెలుపుతో ఊరిలో పండుగ వాతావరణం!

**ప్రజల తీర్పుతో కమలం వికసించింది**
**అబద్ధాల రాజకీయాలకు చెక్**
**అభివృద్ధి, నిజాయితీకి ఘన విజయం**

**బీజేపీ సాధించిన ఘన విజయం సందర్భంగా గ్రామమంతా సంబరాలతో మారుమోగింది.**
**డప్పులు, బాణసంచా, జై బీజేపీ నినాదాలతో ఊరు మొత్తం కమలం రంగులో మెరిసింది.**

**ప్రజా సమస్యలపై పోరాడిన నాయకత్వానికి**
**పనిచేసే పార్టీకి**
**జనసేవే లక్ష్యంగా ఉన్న బీజేపీకే ప్రజల మద్దతు**

**ఈ విజయం**
**కుట్ర రాజకీయాలకు గట్టి గుణపాఠం**
**ప్రజలను మోసం చేసిన శక్తులకు హెచ్చరిక**

**ఇది ఓ సాధారణ గెలుపు కాదు%౹౹**
**%ప్రజల విశ్వాసానికి వచ్చిన తీర్పు!**



**బీజేపీ గెలుపు %–% ఊరిలో చరిత్ర!**

**విలాసాగర్‌లో ప్రజా విజయోత్సవం!**

**సర్పంచ్ గరిగంటి శ్రీధర్‌కు ఘన స్వాగతం**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 19**
జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైన గరిగంటి శ్రీధర్కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల విజయం అనంతరం శుక్రవారం భారీ జనసందోహంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించగా గ్రామమంతా సంబరాలతో మారుమోగింది.



గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో
మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు భారీగా పాల్గొని
మంగళహారతులు, నినాదాలతో శ్రీధర్‌ను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా గరిగంటి శ్రీధర్ మాట్లాడుతూ,
“నాపై విశ్వాసంతో గెలిపించిన ప్రతి గ్రామస్తుడి రుణం తీర్చుకుంటా.
ఐదు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి సేవలు అందిస్తా.
ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తా” అని హామీ ఇచ్చారు.

గ్రామస్తులు చూపిన అపూర్వమైన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ,
తన విజయానికి కారణమైన మిత్రులు, స్నేహితులు, ఆడబిడ్డలు, అన్నదమ్ములు, గ్రామ పెద్దలకు పేరుపేరునా నమస్కరించారు. ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతానని స్పష్టం చేశారు.

ఇది ఒక వ్యక్తి గెలుపు కాదని,
విలాసాగర్ గ్రామ ఐక్యతకు వచ్చిన ఘన విజయం అని పేర్కొన్నారు.
గెలిచిన వారు–ఓడిన వారు అన్న తేడా లేకుండా
అందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధి దిశగా ముందుకు సాగుతానని తెలిపారు.

ఈ విజయోత్సవ కార్యక్రమంలో
నూతన పాలకవర్గ సభ్యులు
మహిళలు
యువతీ యువకులు
గ్రామస్తులు
భారీ ఎత్తున పాల్గొని ఉత్సాహంగా మద్దతు తెలిపారు.
విలాసాగర్‌లో శ్రీధర్ గెలుపు %–% ప్రజల విశ్వాసానికి నిదర్శనం!

## “ఓ పేద విద్యార్థిని భవిష్యత్తు కోసం.. తన ఆస్తినే ష్యూరిటీగా పెట్టిన హరీష్ రావు”

సిద్ధిపేటలో పుట్టి పెరిగిన ఓ పేద కుటుంబ యువతి, కష్టపడి ఎంబీబీఎస్ పూర్తి చేసింది. మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి సీటు దక్కించుకుంది. కానీ పీజీ ఫీజులకు అవసరమైన రూ.20 లక్షల రుణం కోసం ష్యూరిటీగా పెట్టే ఆస్తి లేక కుటుంబం తీవ్ర ఆందోళనలో పడింది.
టైలర్‌గా పనిచేసే తండ్రి ఆదాయం ఇంతటి బాధ్యతను మోయలేదు. లోన్ అందుబాటులో ఉన్నా అది పొందడానికి కావలసిన భూమి, ఇల్లు లేదా ఆస్తి ఏదీ వారివద్ద లేదు.
ఈ పరిస్థితి తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ముందుకు వచ్చారు. అమ్మాయి ప్రతిభ, ఆత్మవిశ్వాసం, కష్టం చూసి 20 లక్షల ఎడ్యుకేషన్ లోన్‌కు తన సిద్దిపేట ఇంటినే ష్యూరిటీగా పెట్టారు.



బ్యాంక్ అధికారులు స్వయంగా ఆయన వద్దకు వచ్చి అందుబాటులో ఉన్న పత్రాలపై సంతకాలు తీసుకుని, చెక్కును అక్కడికక్కడే విద్యార్థినికి అందజేశారు. అదనంగా, హరీష్ రావు మరొక రూ.1 లక్ష సహాయం కూడా అందించారు. తర్వాత ఆమె కుటుంబాన్ని ఇంటికి ఆహ్వానించి భోజనం పెట్టి “బాగా చదివి పేదల సేవ చేయాలి” అని ఆశీర్వదించారు.సిద్దిపేట ప్రజలతో హరీష్ రావుకు ఉన్న బంధం ఎంత గాఢమో, ఏ ఎన్నిక వచ్చినా 70% పైగా ఓట్లు ఎలా వస్తాయో ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది.

## బీఆర్ఎస్ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**బిగ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పిలుపు**
**డిసెంబర్ 19**
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చగా గెలిచిన సర్పంచులను,ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం రోజున హుస్నాబాద్ లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు. అక్కన్నపేట మండలంలోని జనగామ గ్రామ సర్పంచిగా ఎన్నికైన బొడ్డు ఈశ్వర్, మంచినీళ్ల బండ నరెడ్ల కుమార్ సర్పంచ్ గా ఎన్నికైన, మోత్కులపల్లి ఏల్పుగొండ కొమరవ్వ రవీందర్, చాపగాని తండా భూక్య తిరుపతి నాయక్, కేష్ నాయక్ తండ లావుడియా సులోచన దేవన్, కట్కూర్ గ్రామ సర్పంచిగా కొడ ముంజ బాలరాజు సర్పంచ్ గా ఎల్కతుర్తి మండలం చింతల పల్లి గ్రామ సర్పంచ్ గా బొంకూరు రజిత, హుస్నాబాద్ మండలంలోని జిల్లెల గడ్డ సర్పంచి లావుడ్యా స్వరూప గార్లకుఉప సర్పంచ్ లకు మరియు వార్డ్ సభ్యులకు సతీష్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ... కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాబట్టుకోవడంతోపాటు గ్రామస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు.



గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు అభ్యర్థులను బెదిరింపులకు గురిచేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దని, బీఆర్ఎస్ పార్టీ తో పాటు పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఇమ్మెన్స్ (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు)

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 19**

పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా కలెక్టర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆకాశమే హద్దుగా ఇమ్మెన్స్ పేరుతో నిర్వహించినటువంటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించి విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చక్కటి ప్రణాళికలను రూపొందించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ చదువులో రాణించి ఉత్తమ స్థానాలలో స్థిరపడాలని , తల్లిదండ్రుల ఆశాయలకు అనుగుణంగా కృషి చేయాలని సూచించారు.

చిన్నతనం నుండి చదువు పట్ల మక్కువ పెంచుకొని సమాజంలో ఏదో ఒక అద్భుతమైన స్థానంలో స్థిరపడాలని కోరికను దృఢపరుచుకొని నేడు మన కరీంనగర్ జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరిస్తున్నాని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క కార్యకలాపాలను పరిశీలించాలని , తగిన సందర్భాలలో సలహాలు ఇవ్వాలని చెప్పారు.

భారతదేశంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు నైతిక విలువలను పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై నరేందర్ రెడ్డి





చేస్తున్నటువంటి కృషి చాలా స్ఫూర్తిదాయకమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అల్ఫోర్స్ విద్యా సంస్థలు ముందంజలో నిలుస్తున్నాయని కొనియాడారు.

విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సాధన చేయడమే కాకుండా వాటిలో పట్టు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు తల్లిదండ్రులు ఏర్పరిచిన లక్ష్యాలను సాధించాలని కోరారు.

సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళికల రూపొందించుకొని లక్ష్యం వైపు పయనించాలని చెప్పారు .ఇటీవల కాలంలో మన దేశంలోనే పలు ప్రాంతాల్లో సందర్శించిన ఫుట్బాల్ దిగజం మెస్సిలాంటి క్రేజీ ను సంపాదించుకోవాలని ఉదాహరణ చెప్పారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మీకు గొప్ప స్ఫూర్తి , మార్గదర్శకమని ప్రశంసించారు. నేటి కాలంలో విద్యార్థులకు నైతిక విలువల చాలా అవసరమని , వాటి ద్వారానే విద్యార్థులకు ఖ్యాతి వస్తుందని చెప్పారు. విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విజయం సాధించే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. విద్యా సంస్థల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి , ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మన దేశ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి.

జిల్లా కలెక్టర్ బయోపిక్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది మార్గదర్శకంగా కొనసాగింది. పలు నృత్యాలు శివతాండవం, శ్రీకృష్ణుని మాయాలీలలు, , మహిషాసురమర్దిని మహత్యం, మరాఠా రాజు శివాజీ జీవిత చరిత్ర, స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన తనాజీ, అపూర్వమైన కథక్ రామలీల, హనుమాన్ చాలీసా విశిష్టత, చారిత్రాత్మక ఆపరేషన్ సింధూర్, పల్లె వాతావరణం తలపించిన పల్లె అందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ పరీక్షల్లో , క్రీడల పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు శుభాకాంక్షలు తెలియజేశారు.

అత్యంత వేడుకగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల పురోగతిపై ఆరా**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు, భీమేశ్వర ఆలయంలో భక్తులకు మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆర్ అండ్ బీ సీఈ, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో భక్తుల రద్దీ ఉంటుందని వివరించారు. దానికి అనుగుణంగా వసతులు కల్పించాలని ఆలయ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులపై ఆరా తీశారు. ఆయా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. వీడియో కానారేన్స్ లో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, వీటీఏడీఏ సెక్రటరీ అన్సర్, శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయ డీఈ మధు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి టీఎన్జీవో,టీజీవోల కృతజ్ఞతలు



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 19**

కరీంనగర్ జిల్లాలో ఇటీవల మూడు దశల్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో, అత్యంత సమర్థవంతంగా విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి టీఎన్జీవోల సంఘం , టీజీవోల సంఘంల తరపున పుష్పగుఛరే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే ముందుగానే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసి కరీంనగర్ జిల్లాను ముందువరుసలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగం చూపిన సమన్వయం ప్రశంసనీయమని టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి , టీజీవోల జిల్లా అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ పేర్కొన్నారు.

ప్రజలకు గానీ, ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగ్విజయంగా ఎన్నికలను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందరరేగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులు, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, గడ్డం సుధాకర్, ముప్పిడి కిరణ్ కుమార్, ఒంటెల రవీందర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ అరవింద్ సింగ్, అభినవ రెడ్డి, మహేందర్ రెడ్డితో పాటు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు కోటా రామస్వామి, శంకర్ శ్రీనివాస్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నైపుణ్యంలేని కూలీలను విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వం

**–జోగిపేట మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు**



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**

నైపుణ్యంలేని కూలీలను బిజెపి ప్రభుత్వం విస్మరిస్తుందని జోగిపేట మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు అన్నారు. ఆయన జోగిపేటలో మాట్లాడుతూ యూపీఐ గవర్నమెంట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నేషనల్ రూలర్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ లో నుండి మహాత్మా గాంధీ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ప్రారంభించడం జరిగింది. మారుమూల ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు నైపుణ్యంలేని కూలి పని చేసుకునే వారికి కనీసం వందరోజుల పని కల్పించాలనే సదుద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2005లో అనంతపూర్ జిల్లాలో ప్రారంభించడం జరిగింది. యూపీఐ గవర్నమెంట్ ఉన్నన్ని రోజులు ఎంతో ప్రతిష్టాత్మకంగా కూలి పని చేసుకుని ప్రతి గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు కనీసం వంద రోజులు పని కల్పించి వారి జీవనోపాధికి ఎంతో తోడ్పడిన ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఎన్ఆర్ఈజీఎస్ వచ్చే నిధులను దారి మరణించాలని విశ్వ ప్రయత్నాలు బీజేపీ ప్రభుత్వం చేస్తుందని, గత పది సంవత్సరాల నుండి కనీసం సగటున 30 రోజుల పని కల్పించడంలో కూడా బిజెపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అంతే కాకుండా ఇప్పుడు మొత్తానికి ఈ ఎన్ఆర్ఈజీఎస్ ని తీసేసే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఇకనైనా ఈ బీజేపీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని నైపుణ్యంలేని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే కూలీలకి పని కల్పించి వారి ఉపాధికి మేలు వేయాల్సిందిగా డిమాండ్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానన్నారు.

# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు దైవదూషణ పేరుతో హిందే యువకుడి దారుణ హత్య

**– సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్**

బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టా÷-గ్గ÷ట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కాలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

# గెలిచినా, ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండాలి.

**–తిమ్మాపూర్ బీజేపీ మండల ఎన్నికల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి.**



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 19**

స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలిచిన వారైనా, ఓడిపోయిన వారైనా ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక సంస్థల బీజేపీ మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లి లో సమీక్ష నిర్వహించారు.రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా పిస్క సౌజన్య కిషోర్, ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ఉప్పులేటి ప్రవీణ్, గుంటుక లత, వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, గొల్లపల్లి వార్డు సభ్యులు మారం శివాణి, పోరండ్ల వార్డు సభ్యులు నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, మల్లాపూర్ వార్డు సభ్యులు తాళ్లపల్లి నందకిశోర్, గొల్లన అనిల్, బాలయ్యపల్లి వార్డు సభ్యులు జాడి రాజు లకు మండల పార్టీ పక్షాన శాలువాలతో సన్మానం చేసారు.ఓటమిపాలైన వారి కష్ట సుఖాలు తెలుసుకొని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కలిపించినట్లు మండల అధ్యక్షులు తెలిపారు. ప్రతీ గ్రామం లోని బూత్ ల వారిగా పార్టీ ని పటిష్టం చేసుకొని ఓటు ను పొందాలని అన్నారు. ప్రతీ గ్రామం లో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్నవేనని వాటిని అత్యధికంగా తీసుకురావడానికి స్థానిక ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా నాయకులు వేల్పుల రవీందర్,కొయ్యడ శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య, రామిడి మహేందర్ రెడ్డి, తక్కిటి దేవేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడుగుల లీడర్ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్..

**–స్వాతంత్ర్య సమరయోధుడు,పాత్రికేయుడు,రచయిత, విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి**
**–ఆ మహనీయుడి కృషితోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ఏర్పడింది**
**–ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం..**
**–నీలం మధు ముదిరాజ్**





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ముందుచూపుతో ఆయన చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని గుర్తు చేశారు. బహుజనుల పక్షాన ఉండి కృష్ణస్వామి ముదిరాజ్ వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను, ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.

# శబరిమల బంగారం మాయం కేసు ఇడి దర్యాప్తునకు కేసు అప్పగింత

శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ సందర్భంగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టయిన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం.ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# ఆపరేషన్ కగార్.. మావోయిస్టు పార్టీ చేసిన బ్లండర్ మిస్టేక్ ఇదే!

# మావోయిస్టుల ఓటమిపై ఒక మిలిటరీ విశ్లేషణ ..





ఆపరేషన్ కగార్‌ను అంచనా వేయడంలో జరిగిన ఘోర తప్పిదం మూలంగానే మావోయిస్టు పార్టీ.. చరిత్రలోనే కనీ వినీ ఎరుగని నష్టాలను చవిచూసిందా? ఆ పార్టీ కార్యదర్శి బసవరాజ్ సహా పలువురు సీసీ, ఎస్‌జెడ్సీ, డీవీసీ సభ్యులు, హిడ్మా సహా పీఎల్జీఏ బెటాలియన్, కంపెనీ, ప్లాటూన్ల కమాండర్లు, కీలక సభ్యులు చనిపోవడానికి పొలిట్‌బ్యూరో తీసుకున్న తప్పుడు నిర్ణయమే కారణమా? 2024 ఆగస్టులో విడుదల చేసిన సర్క్యులర్‌లో పార్టీ శ్రేణులకు, గెరిల్లా బలగాలకు సరైన వ్యూహం-ఎత్తుగడలను కనుక సూచించి ఉంటే ఇన్ని నష్టాలు జరిగేవి కావా? కగార్ దాడి తీవ్రతను పార్టీ, పీఎల్జీఏ నాయకత్వ కమిటీలు తక్కువ అంచనా వేయడం వల్లే నష్టాలు జరుగుతున్నాయని(2024 జనవరి నుంచి జులై కాలంలో) గుర్తించిన పొలిట్‌బ్యూరో.. కింది కమిటీలు చేసిన తప్పిదాన్నే తాను కూడా చేసిందా? అన్న ప్రశ్నలకు అవుననే సమాధానమే వస్తోంది.

### కార్పెట్ క్యాంపింగ్ ఎత్తుగడలు..

ఆగస్టు సర్క్యులర్‌లో ఆపరేషన్ కగార్ గురించిన వివరాలను పొలిట్‌బ్యూరో సరిగ్గానే ఇచ్చింది. 2024 జనవరిలో ప్రారంభమైన ఈ యుద్ధచర్యలో శత్రువు ఇదివరకెన్నడూ లేని స్థాయిలో భారీ దాడికి పూనుకుంటున్నాడని వివరించింది. గతంలో కొనసాగిన ఆపరేషన్ గ్రీన్‌హంట్-1 అండ్ 2, ఆపరేషన్ సమాధాన్‌లకు ఈ కగార్ పూర్తి భిన్నంగా ఉన్నదని తెలిపింది. ఈసారి శత్రువు కార్పెట్ క్యాంపింగ్ పద్ధతిని అవలంభిస్తున్నాడని, 2019-2023 కాలంలో ఏర్పాటు చేసిన 199 పోలీసు క్యాంపులకు తోడుగా మరిన్ని క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాడని పేర్కొంది. 500 నుంచి 1000 వరకు సీఆర్పీఎఫ్ కోబ్రా, బీఎస్ఎఫ్ వగైరా బలగాలుండే ఈ క్యాంపులను ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్(ఎఫ్ఓబీ)లుగా పిలుస్తున్నారని, భవిష్యత్తులో వీటి సంఖ్య మరింత పెరగనున్నదని వివరించింది. గ్రీన్‌హంట్ కాలంలోనే 200 పోలీసు క్యాంపులను పెట్టారని, 2200 కమ్యూనికేషన్ టవర్లను నిర్మించారని తెలిపింది.

### బస్తర్‌ను విముక్తి చేయడమే లక్ష్యం..

కగార్ యుద్ధం లక్ష్యం మావోయిస్టుల నుంచి బస్తర్ ప్రాంతాన్ని.. ప్రత్యేకించి అబూజ్మాడ్, దక్షిణ బస్తర్ గెరిల్లా బేస్‌లను 2025 చివరకల్లా విముక్తి చేయడంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్దేశించారని సర్క్యులర్‌లో ఆరోపించింది. జిల్లా, రాష్ట్ర, కేంద్ర బలగాలు, ఆర్మీ, ఎన్‌ఎస్జీ కమాండోలు, వాయుసేన కలిపి ఇప్పటికే బస్తర్‌లో సుమారు ఏడు లక్షల శత్రు బలగాలున్నాయని అలర్ట్ చేసింది. ఈ బలగాలు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నాయని, శాటిలైట్స్, డ్రోన్స్, నైట్ విజన్ డివైసెస్‌ను విచ్చలవిడిగా వాడుతున్నాయని చెప్పింది.

### 5-10 కిమీ.లకు ఒక క్యాంపు..

కగార్ దాడి ప్రధానంగా చుట్టివేత దాడుల రూపంలో జరగనుందని పొలిట్‌బ్యూరో సరిగ్గానే అంచనా వేసింది. కార్పెట్ క్యాంపింగ్ అంటే ఉద్యమ ప్రాంతాలను చిన్న చిన్న క్లస్టర్లుగా విభజించి ప్రతి 5 నుంచి 10 కిమీ.లకు ఒక క్యాంపును ఏర్పాటు చేయడమని తెలిపింది. ఫలితంగా పీఎల్జీఏ బలగాల మొబిలిటీకి పరిమితులు ఏర్పడతాయని, బెటాలియన్, కంపెనీ స్థాయి పెద్ద ఫార్మేషన్లు తిరగడం కష్టమవుతుందని అర్థం చేయించింది. ఈ పరిస్థితుల్లో దాడులు చేస్తున్నప్పుడు తప్ప మిగతా అన్ని సమయాల్లో నాలుగేసి సభ్యులున్న రెండు టీంలతో కలిపి 8 మందితో ఏర్పడిన సెక్షన్ల సంఖ్యలోనే తిరగాలని, గెరిల్లా యుద్ధానికి అవసరమైన రహస్య పనివిధానాన్ని ఖచ్చితంగా పాటించాలని, ఆత్మరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది. పార్టీ, మిలిటరీ నిర్మాణాలకు సంబంధించి ఇంకా పలు నిర్ణయాలను తీసుకుంది. సంఖ్య లేని కొన్ని నిర్మాణాలను రద్దు చేసింది.

### బ్లండర్ మిస్టేక్ ఇదే..

అయితే, కగార్ దాడిపై ఇన్ని వివరాలను, నిర్మాణాల్లో మార్పులు-చేర్పులను, వ్యూహం-ఎత్తుగడల విషయంలో జాగ్రత్తలను చెప్పిన పొలిట్‌బ్యూరో కీలకమైన నిర్ణయానికి సంబంధించి బ్లండర్ మిస్టేక్ చేసింది. 31 పేజీల(ఇంగ్లిష్) ఆ సర్క్యులర్‌లోని 25వ పేజీలో, ఇతర పేజీల్లో ఇలా చెప్పింది.

"మన బలగాలను సాధ్యమైనంత వరకు రక్షించుకుంటూ.. శత్రుబలగాలను సాధ్యమైనంత ఎక్కువగా నిర్మూలించడమే యుద్ధ లక్ష్యంగా ఉండాల"ని మావో చెప్పారు. మన ప్రధాన బలగాలను, ప్రధాన నాయకత్వాన్ని యుద్ధరంగం నుంచి దూరంగా తరలించడం.. పాక్షికంగా ఎక్కువ కాలం తరలించడం వ్యూహాత్మక తిరోగమనం(స్ట్రాటజికల్ రిట్రీట్) కిందికి వస్తుంది. ప్రధాన బలగాలు మినహా ఇతర ద్వితీయ, తృతీయ బలగాల్లో కొంత భాగాన్ని, పార్టీ నాయకత్వంలో కొంత భాగాన్ని యుద్ధరంగం నుంచి దూరంగా తరలించడం.. పాక్షికంగా తక్కువకాలం తరలించడం.. ఎత్తుగడల రీత్యా తిరోగమనం(టాక్టికల్ రిట్రీట్) కిందికి వస్తుంది.

ఈ యుద్ధ సిద్ధాంతాలను గమనంలో ఉంచుకుంటే ప్రస్తుతం(2024 ఆగస్టు) దండకారణ్యం గెరిల్లా జోన్‌లో మనం చేపట్టాల్సింది టాక్టికల్ రిట్రీట్. అనగా ప్రధాన బలగాలను ఇక్కడే ఉంచి, ఇతర బలగాలలో, పార్టీ నాయకత్వంలో కొంత భాగాన్ని కార్పెట్ సెక్యూరిటీ ఉన్న ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు తరలించాలి. ఇక్కడున్న ప్రధాన బలగాలు మారిన పరిస్థితుల్లో చిన్న ఫార్మేషన్లుగా తిరగాలి. దాడుల సమయంలో కలవడం, తర్వాత విడిపోవడం ప్రాతిపదికన అబూజ్మాడ్, దక్షిణ బస్తర్ బెటాలియన్లు పనిచేయాలి."

### టాక్టికల్ రిట్రీట్ నిర్ణయం ఫలితమే..

పై నిర్ణయమే మావోయిస్టు పార్టీ, పీఎల్జీఏ బలగాల పాలిట అశనిపాతంలా పరిణమించిందని తదుపరి జరిగిన పరిణామాలను బట్టి చెప్పవచ్చు. ఈ సర్క్యులర్‌లో పొలిట్‌బ్యూరో చెప్పిన ప్రభుత్వ కగార్ యుద్ధవ్యూహాన్ని, ఎత్తుగడలను మిలిటరీపరంగా విశ్లేషిస్తే అబూజ్మాడ్, దక్షిణ బస్తర్ ప్రాంతాల నుంచి పార్టీ చేయాల్సింది టాక్టికల్ రిట్రీట్ కాదు. నిజానికి స్ట్రాటజికల్ రిట్రీట్ చేయాలి. భారత మిలిటరీ, పారా మిలిటరీ బలగాల సంఖ్య, ఆయుధసంపత్తి, వనరులతో పోల్చితే, మావోయిస్టు బలగాలకు హస్తి మశకాంతరం వంటి తేడా ప్రస్ఫుటంగా కనపడుతుంది. కేవలం నారాయణపూర్, బీజాపూర్, సుక్మా జిల్లాల్లోని భూభాగంతో కూడిన పరిమిత ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన మెయిన్ ఫోర్స్ గా ఉన్న రెండు బెటాలియన్లు, సెకండరీ ఫోర్స్ గా ఉన్న మరికొన్ని కంపెనీలు, ప్లాటూన్లు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. శత్రువు ప్రతి 5 నుంచి 10 కిమీ.ల పరిధిలో 500-1000 మంది బలగాలతో కూడిన ఒక క్యాంపును కార్పెట్ సెక్యూరిటీలో భాగంగా ఏర్పాటు చేస్తున్నాడంటే, ఆ విషయాన్ని పొలిట్‌బ్యూరో సీరియస్‌గా తీసుకోవాల్సివుండింది.

### పరిస్థితులపై లోపించిన అంచనా..

2024లోనే ఈ పరిస్థితి ఉందంటే సమీప భవిష్యత్తులో పోలీసులు మరిన్ని క్యాంపులు ఏర్పాటుచేసి గెరిల్లా ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి, దాడులు కొనసాగిస్తాడనే అంచనాకు అది రావాల్సివుండింది. ఎందుకంటే కగార్ మొదలైనప్పటి నుంచి అనగా 2024 జనవరి నుంచి 2025 అక్టోబర్ 7వ తేదీ వరకు పాత 200 క్యాంపులకు తోడుగా కొత్తగా ప్రభుత్వం మరో 100 క్యాంపులను ఏర్పాటుచేసింది. అనగా మూడు జిల్లాల ప్రాంతంలో మొత్తం 300 క్యాంపులు ఉన్న పరిస్థితుల్లో గెరిల్లా బలగాలు మనగలగడం కష్టమని పొలిట్‌బ్యూరో గుర్తించాల్సివుండింది.

ఈ బ్లండర్ మిస్టేకే తదుపరి పోలీసు బలగాలు క్రమంగా గెరిల్లా ప్రాంతాలను చుట్టుముడుతూ, ఒక్కో గ్రామాన్ని తమ స్వాధీనంలోకి తీసుకుంటూ విజృంభించడానికి దారితీసింది. అలా మారుమూల అడవుల్లోకి, మావోయిస్టు షెల్టర్ జోన్లలోకి చొచ్చుకురావడం, చుట్టుముట్టడం, కార్డన్ సెర్చ్ చేసి మావోయిస్టు నాయకత్వాన్ని, బలగాలను, కేడర్లను నిర్మూలించడం జరిగింది. కార్యదర్శి బసవరాజ్ సహా పలువురు కేంద్ర కమిటీ సభ్యులు, ఇతర స్పెషల్ జోన్, డివిజన్, ఏరియా స్థాయి పార్టీ నేతలు, కేడరు, పీఎల్జీఏ కమాండర్లు, గెరిల్లాలు ఇలాంటి చుట్టివేత దాడుల్లోనే మరణించారు.

### వ్యూహాత్మక తిరోగమనం చేసివుంటే..

టాక్టికల్ రిట్రీట్ బదులుగా స్ట్రాటజికల్ రిట్రీట్‌కు కనుక నిర్ణయం తీసుకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. మెయిన్ ఫోర్స్ గా ఉన్న రెండు బెటాలియన్లను, వాటి నాయకత్వాన్ని, పార్టీ కార్యదర్శి బసవరాజ్ సహా పలువురు సీసీ సభ్యులను, ముఖ్యమైన డీకే ఎస్జెడ్సీ సభ్యులను బయటి ప్రాంతాలకు 2025 ప్రవేశించడానికి ముందే కనుక తరలించివుంటే ప్రస్తుత పరిస్థితి ఉత్పన్నమయ్యేదే కాదు. ప్రజల మనోనిబ్బరం నిలబెట్టడానికి, శత్రుబలగాలను చికాకుపర్చే చర్యలు చేపట్టడానికి పీఎల్జీఏకు చెందిన సెకండరీ ఫోర్స్, ప్రజా మిలీషియాకు చెందిన ప్లాటూన్లను, పార్టీ నిర్మాణ దళాలను(ఎల్ఓఎస్) మాత్రం ఉంచివుంటే అవి ప్రజల సహకారంతో రహస్యంగా సంచరించేవి. ప్రభుత్వ బలగాలకు వాటి ఆనుపానులు దొరకడం కష్టమయ్యేది.

అలా కాకుండా బెటాలియన్, కంపెనీ స్థాయి ఫార్మేషన్లను గెరిల్లా బేస్ ప్రాంతాల్లోనే ఉంచిన ఫలితంగా వాటి కదలికలను, క్యాంపుల ఉనికిని పోలీసులు డ్రోన్స్, శాటిలైట్స్ ద్వారా చాలా సులభంగా గుర్తించగలిగారు. ఆ సర్క్యులర్‌లోనే చెప్పినట్టు ప్రభుత్వ బలగాల కంట్రోలులోకి వచ్చిన గ్రామాల్లో ఏర్పరచుకున్న ఇన్ఫార్మర్ నెట్వర్క్ కూడా వారికి బాగానే ఉపయోగపడింది. వచ్చిన సమాచారాన్ని వినియోగించుకుని, టెర్రయిన్ పైన పట్టు ఉన్న స్థానిక ఆదివాసీలతో కూడిన డీఆర్జీ బలగాల సహకారంతో దాడులు చేసి తీవ్ర నష్టాలను కలిగించింది.

### చైనాలో లాంగ్‌మార్చ్ ఎందుకు చేశారంటే..

చైనా మార్గమే మన మార్గమంటూ.. దీర్ఘకాలిక ప్రజా యుద్ధపంథాను అనుసరించిన మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో.. మావో చైనా విప్లవ యుద్ధంలో అనుసరించిన వ్యూహం-ఎత్తుగడలను అధ్యయనం చేయడంలో, ఆచరణకు అన్వయించడంలో ఘోరంగా విఫలమైనట్లు భావించాలి. 1934లో చాంగ్‌కైషేక్ ప్రభుత్వ బలగాలు చేపట్టిన ఐదవ చుట్టివేత-అణచివేత దాడుల సందర్భంగా చేపట్టిన లాంగ్‌మార్చ్ ను మనం మరచిపోకూడదు. శత్రువు చుట్టుముట్టిన జియాంగ్సీ విముక్తి ప్రాంతంలోనే ప్రధాన బలగాలు ఉంటే అవి నిర్మూలనకు గురయ్యే ప్రమాదం ఉందని గుర్తించిన చైనా కమ్యూనిస్టు పార్టీ 86వేల సంఖ్యలో ఉన్న ఎర్రసైన్యం చేత ఉత్తర రాష్ట్రాలకు తిరోగమింపజేసింది. ఏడాది పాటు కొనసాగిన ఈ లాంగ్‌మార్చ్ చివరకు 1935 అక్టోబర్‌లో యేనాన్ చేరింది. కేవలం 8వేల మంది సైనికులే మిగిలినా, ఆ బలగాన్ని మావో పాల నుంచి తీసిన వెన్నతో పోల్చాడు. ఆ చిన్న సైన్యమే తదనంతర కాలంలో ఇంతింతై వటుడింతై.. అన్న స్థాయిలో పెరిగి చివరకు చైనా విప్లవాన్ని విజయవంతం చేసింది.

దండకారణ్యంలో కూడా మావోయిస్టు పార్టీ పైవిధంగా వ్యూహాత్మక తిరోగమనం ఎత్తుగడలను చేపట్టి ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, జార?ండ్‌ల మీదుగా తిరోగమించివుంటే లేదా ప్రధాన బలగాలను, నాయకత్వాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు తరలించివుంటే చరిత్ర ఇంకో రకంగా ఉండేదేమో.

**-మార్కండేయ**



## కోఆప్షన్ సభ్యులుగా దివ్యాంగులకు అవకాశం ఇవ్వాలి

- విహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ

**మందమర్రి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**

స్థానిక సంస్థలలో గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా దివ్యాంగులకు అవకాశం ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ కోరారు. మండలంలోని పులిమడుగు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన విహెచ్పిఎస్ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేయుత పెన్షన్ దారులు ఉన్నందున పంచాయతీ పరిధిలో వారి సేవలు కొనసాగించడం కొరకు పంచాయతీ పాలనలో వికలాంగులకు సైతం భాగస్వామ్యం చేసి, పంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇవ్వాలని ఎన్నిక కాబడిన సర్పంచ్లను, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు ఇందూరి రమేష్, నాయకులు బానోతు రాజు, బొద్దుల బుచ్చి రాజం, ధరావత్ రాందాసు, దురిశెట్టి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## పూర్తి హంగులతో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం

- ఏరియాకే తలమానికంగా పవర్ ప్లాంట్
- ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు**



ఏరియాలోని పాత ఏజెంట్ కార్యాలయ స్థలంలో 240 ఎకరాల్లో 67.5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పూర్తి హంగులతో నిర్మాణం జరుగుతుందని, ఇది ఏరియాకి తలమానికమని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ప్లాంటును శుక్రవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తో కలిసి హైదరాబాద్ కు చెందిన సీఈఐజి అధికారులు కే నందకుమార్, ఏ రాజులు సందర్శించి, ప్లాంట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఉద్యోగాలు లభించడంతో పాటు సింగరేణి సంస్థకు స్వయం పవర్ జనరేషన్ కు చాలా వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, ఏరియా వర్క్ షాప్ డిజిఎం ధూప్ సింగ్, ఎస్టిపిపి సోలార్ ఏజిఎం ఎస్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన మొదటి జిల్లా కరీంనగర్

- రాష్ట్ర ఎన్నికల సంఘం అభినందన

**కరీంనగర్ తెలుగు వెలుగు ప్రతినిధి ,డిసెంబర్ 20:**





మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తిచేసిన మొదటి జిల్లాగా కరీంనగర్ నిలిచింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల సంఘం పేర్కొంది .'గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొత్తం మూడు దశల్లో అన్ని జిల్లాల కంటే ముందుగా ఎన్నికల ప్రక్రియ ను పూర్తి చేసిన జిల్లాగా కరీంనగర్ నిలిచి నందుకు గాను జిల్లా కలెక్టర్ తో బాటు ఎన్నికల యంత్రాంగాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రశంసించింది

జిల్లాలో ఈనెల 11, 14, 17 తేదీల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరిగింది. 11న గంగాధర, చొప్పదండి, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు నిర్వహించిన పోలింగ్ 81.42 శాతం నమోదయింది. రెండో విడతలో ఈనెల 14న చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాలకు పోలింగ్ నిర్వహించగా 86.58 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడతలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, వి సైదాపూర్ మండలాలకు పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగగా 86.42% పోలింగ్ నమోదయింది

అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్

పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, పోలింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందనలు తెలిపారు.

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లును, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ను కలెక్టర్ అభినందించారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456